

# చైతన్యరథం





సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

చేసిన పనులు ధైర్యంగా చెప్పుకునే పార్టీ టీడీపీ. తప్పులు చేసి పరదాలు కట్టుకుని తిరిగే పార్టీ వైసీపీ. ప్రభుత్వ జీవోలు బయటకు రాకుండా దాచిపెట్టారు. తప్పుడు, చీకటి జీవోలను వెబ్సైట్లో దాచిపెట్టారు. పద్ధతిలేని రాజకీయాలు చేసే వారి వల్ల లాభం లేదు. పేదలు లేని సమాజం చూడాలనేది నా జీవిత ఆశయం. పేదలను ఆదుకునేందుకు ప్రపంచంలోని తెలుగువారిని అనుసంధానిస్తా. టీడీపీ-జనసేన గాలి ఉధృతంగా వీస్తోంది. సునామీలో వైసీపీ కొట్టుకుపోవడం ఖాయం

– నారా చంద్రబాబునాయుడు




**పదండి ముందుకు..**

యువగళంతో -ప్రత్యర్థిమూకల గుండెల్లో సింహస్వప్నమయ్యాడు యువనేత లోకేష్. పదిమందితో మొదలైన యువగళం పదదుగులు సాగేసరికి ఆగిపోతుందనుకున్నారు ప్రత్యర్థులు. యాత్ర మొదలైంది. పది రోజులు సాగేసరికి నీరసపడుతుందనుకున్నారు. యాత్ర కొనసాగింది. ఆనాడు యుతనేతను గేలి చేసిన ప్రత్యర్థి మూకలే -యాత్ర సాగిన తీరును నిశ్చేష్టులై చేతలుడిగి చూస్తూండిపోయారు. యువగళం పాద యాత్ర పక్షాలు దాటింది. మాసాలను అధిగమించింది. రాయీ రప్పా, పుల్లా పుడకా, నీరూ నిప్పూ దాటుకుంటూ.. ఊళ్లకు ఊళ్లు, మండలాలు, జిల్లాలు దాటుకెళ్తూ.. అప్రతిహతంగా సాగింది. ఆదిలో అడుగులు వేయడానికి తటపటాయించిన తెదేపా శ్రేణులు సైతం.. పసుపుచొక్కాలు తొడిగారు. తలపాగాలు బిగించారు. మహా సంకల్పంతో సాగిపోతున్న 'యాత్ర'లో పాదం మోపారు. అగ్రసేనానిగా యువనేత ముందు నిలిస్తే.. శత్రుమూకను దునుమాడేందుకు దుమ్ములేపుకుంటూ పార్టీ సేన కదంతొక్కింది. అప్పుడు మొదలైంది -ప్రత్యర్థి మూకల గుండెల్లో గుబులు. ఆనాటినుంచీ ఆ దృశ్యం గుర్తొచ్చినపుడల్లా.. ప్రత్యర్థి మూకలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నాయి. ఇప్పుడిక శంఖారావం మొదలైంది. వైకాపా గుండెల్లో వణుకే..



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

చేసిన పనులు ధైర్యంగా చెప్పుకునే పార్టీ టీడీపీ. తప్పులు చేసి పరదాలు కట్టుకుని తిరిగే పార్టీ వైసీపీ. ప్రభుత్వ జీవోలు బయటకు రాకుండా దాచిపెట్టారు. తప్పుడు, చీకటి జీవోలను వెబ్సైట్లో దాచిపెట్టారు. పద్ధతిలేని రాజకీయాలు చేసే వారి వల్ల లాభం లేదు. పేదలు లేని సమాజం చూడాలనేది నా జీవిత ఆశయం. పేదలను ఆదుకునేందుకు ప్రపంచంలోని తెలుగువారిని అనుసంధానిస్తా. టీడీపీ-జనసేన గాలి ఉద్ధృతంగా వీస్తోంది. సునామీలో వైసీపీ కొట్టుకుపోవడం ఖాయం - నారా చంద్రబాబునాయుడు

రాష్ట్ర విస్తృత ప్రయోజనాల కోసమే పొత్తులు: పవన్ కళ్యాణ్ 8

జగన్ పాలనలో వ్యాపార రంగం నిర్వీర్యం దూండీ రాకేష్ ధ్వజం 9

రోజా ఓ కరెప్షన్ క్వీన్ - సందిరెడ్డి గాయత్రి 8

## దిక్కులు పిక్కటిల్లేలా.. నేటినుంచి లోకేష్ శంఖారావం..



- జగన్ సర్కారు అరాచకంపై యుద్ధభేరి
- యువనేత పర్యటన ఉత్తరాంధ్ర నుంచి..
- రోజుకు 3 సెగ్మెంట్లలో కేడర్‌తో భేటీలు
- ఎన్నికలకు సమాయత్తానికి దిశా నిర్దేశం

3

విశాఖ విమానాశ్రయంలో లోకేష్‌కు ఘనస్వాగతం 8



## అర్ధశతాబ్ది సినీ జీవితం మురళీమోహన్ ఘనత

- సినీ, వ్యాపార, రాజకీయ రంగాల్లో సక్సెస్
- ఎన్టీఆర్ ఆశయమైన పేదరికం లేని సమాజం కోసం పాటుపడతాం
- ప్రపంచ దేశాల్లో భారతదేశానికి మోదీ మరింత ప్రాచుర్యం తెచ్చారు
- తెలుగుజాతి నెంబర్ - 1 కావాలన్నదే నా కల
- మురళీమోహన్ 50 ఏళ్ల సినీ ప్రస్థానం కార్యక్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబు
- శిల్పకళావేదిక సహా సైబరాబాద్ అభివృద్ధిని కార్యక్రమంలో మననం చేసుకున్న చంద్రబాబు

2

## జగన్‌రెడ్డి ద్రోహాన్ని గుర్తించిన దళితులు

సర్వేలో వెల్లడైన భారీ వ్యతిరేకత
చంద్రబాబు చేసిన మేలును తలుచుకుంటున్న దళితులు

- 29 దళిత స్థానాల్లో 20 చోట్ల గెలుపుబాటలో తెదేపా
- కేవలం ఆరు చోట్లే వైసీపీకి అనుకూలం
- దళితుల మూడ్‌ను వెల్లడించిన పయనీర్ సర్వే

5

అమరావతి: అందర్నీ కొంతకాలం మోసం చేయవచ్చు, కొందర్ని కొంత కాలం బురిడీ కొట్టించవచ్చు, అందర్నీ ఎల్లకాలం మోసగించలేరు అన్నది ఒక ప్రసిద్ధ సామెత. ఇది ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తీరుకు అద్దం పడుతుంది.

28 కౌంట్‌డౌన్ కామెంట్రీ



జగనన్న కాలనీలతో సీఎం జగన్ ఊర్లు కడుతున్నారు. నాకంటూ స్థలముందని లక్షలాది మందికి ధైర్యం వచ్చింది. జగనన్న ఇచ్చిన ఆస్తిని మీ తరాలకు ఇచ్చి అభివృద్ధి చేసుకోండి.
మాజీ మంత్రి కురసాల కన్నబాబు

ఊళ్లమీద పడెనుకదా
వైకాపా.. తోడేళ్లు!
విధ్వంసం సృష్టించెను
అదేపనిగ ఇన్నాళ్లు!!

ఉన్న ఉసురు తీశాక
ఇంకెందుకు కాలనీలు
జనం కడుపుమండింది
కడతారిక ఘోరీలు!!

వైకాపా పాలనలో
తరతరాల నిర్వీర్యం..
ఆస్తి గీస్తి ఎందుకులే
దిగిపోతే సంతోషం!!

ఆశపెడితె పడటానికి
గొర్రెలేవి లేవిక్కడ..?
ఓట్లాటలో వైకాపా
జలగన్నకు చోటెక్కడ!!

-మహాదేవ

## కేరాఫ్.. వ'సూళ్లూ'రుపేట!



- అక్రమార్జనుడు జగన్‌కు అసలైన నకలు.. కిలివేటి
- ఇతని కన్నుపడితే.. భూ రికార్డులు మారతాయ్
- రికార్డులు మారిన ప్రభుత్వ, ప్రభుత్వేతర భూములు
- వీటిపైనే.. సంపాదించింది రూ.200 కోట్లు
- ఐదేళ్ల దోపిడీ మొత్తం రూ.600 కోట్లు పైనే..
- కొండలకు గుండుకొట్టడం కిలివేటి స్పెషాలిటీ
- నేరుగా చెరువులనే అమ్మకానికి పెట్టిన ఘనుడు
- బెట్టింగులు, గంజాయి మాఫియాకు అండ, అడ్డా
- రేషన్ బియ్యం తమిళనాడుకు తరలింపు
- మత్స్యకారులు 'కుక్క'లంటూ దూషించిన అహంభావి

6

## ప్రముఖ విద్యావేత్త నారాయణ స్మగ్లరా?

- ఆయన ఇంట్లో జరిగిన దాడులు రాజకీయ కక్ష ప్రేరితం
- జగన్‌రెడ్డి వ్యక్తిగత కక్షకు పరాకాష్ట
- జగన్ పగ ఇంకా చల్లారినట్లు లేదు
- నారాయణ ఇంట్లో దాడులపై టీడీపీ నేత షరీఫ్ మండిపాటు

4

## ఓటర్ల జాబితాలో తవ్వినకొద్దీ తప్పులే

- టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగించారు
- పెద్ద సంఖ్యలో డబుల్ ఎంట్రీలు
- చిత్రవిచిత్రమైన డోర్‌నెంబర్లు
- సరిచేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వర్ల రామయ్య లేఖలు

7

## నిరుద్యోగ యువతకు జగన్ తీరని ద్రోహం

- ఉద్యోగాలపై ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు
- తరువాత మాటతప్పి మోసాలు
- సీఎం జగన్‌రెడ్డికి ఎమ్మెల్సీలు చిరంజీవిరావు, కంచర్ల శ్రీకాంత్, రామ్‌గోపాల్‌రెడ్డి లేఖ

9

చైతన్యరథం

# అర్ధశతాబ్ది సినీ జీవితం మురళీమోహన్ ఘనత











- సినీ, వ్యాపార, రాజకీయ రంగాల్లో సక్సెస్
- ఎన్టీఆర్ ఆశయమైన పేదరికం లేని సమాజం కోసం పాటుపడతాం
- ప్రపంచ దేశాల్లో భారతదేశానికి మోదీ మరింత ప్రాచుర్యం తెచ్చారు
- తెలుగుజాతి నెంబర్ - 1 కావాలన్నదే నా కల
- మురళీమోహన్ 50 ఏళ్ల సినీ ప్రస్థానం కార్యక్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబు
- శిల్పకళావేదిక సహా సైబరాబాద్ అభివృద్ధిని కార్యక్రమంలో మననం చేసుకున్న చంద్రబాబు



హైదరాబాద్: 50 ఏళ్ల సినీ ప్రస్థానం మురళీమోహన్ ఘనత అని, కొందరు వ్యక్తులకే అది సాధ్యమవుతుందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సినీ, వ్యాపార, రాజకీయ రంగాల్లో మురళీమోహన్ సక్సెస్ అయ్యారని చంద్రబాబు ప్రశంసించారు. ఎమ్.ఎమ్.ఎమ్ (మాగంటి మురళీ మోహన్) 50 ఏళ్ల సినీప్రస్థానం కార్యక్రమంలో భాగంగా శనివారం హైదరాబాద్ లోని శిల్పకళావేదికలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీమోహన్ 50 ఏళ్ల సినీ, రాజకీయ, వ్యాపార విజయాలను వివరిస్తూ రూపొందించిన 'తెలుగునేల గౌరవం...తెలుగు సినీ గాండీవం' అనే పాటను ఆవిష్కరించారు. అతిథులతో కలిసి జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ...ఎన్నో రోజులు తర్వాత ఈ శిల్పకళావేదికకు రావడంతో పాత రోజులు గుర్తొస్తున్నాయన్నారు. ఒక్కొక్కరు ఒక్కో రంగానికే పరిమితం అవుతారు. అయితే ఎన్టీఆర్ మాత్రం సినీ, రాజకీయరంగాలు రెండింటిలోనూ చరిత్ర సృష్టించారు. ఎన్టీఆర్ సినిమా రంగంలో ఆయనకు ఆయనే సాటి. ఆయన పాత్రలు ఎవరూ వేయలేరు. మళ్లీ అయన పుట్టి వస్తే తప్ప ఆ పాత్రలు వేయడం సాధ్యంకాదు. దేశ రాజకీయాలనూ మార్చి నూతన నిర్వచనం ఇచ్చిన వ్యక్తి ఎన్టీఆర్. తెలుగు ప్రజల గుండెల్లో వుండే వ్యక్తి..తెలుగు జాతి బతికున్నంతకాలం వినబడే వ్యక్తి ఎన్టీఆర్. సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ కొత్త ఒరవడి తీసుకొచ్చారు. మురళీ మోహన్ 350 సినిమాల్లో నటించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఏ ఎన్నికలు వచ్చినా మురళీ మోహన్ తప్పకుండా ప్రచారం చేసేవారు. రాజమండ్రి ఎంపీగా గెలిచి అక్కడి ప్రజలకు సేవలందించారు. మురళీమోహన్ ఏ పనైనా మనసుపెట్టి చేస్తాడు. సినిమా రంగంలో ప్రాధాన్యం కోల్పోతే ఆర్థిక ఇబ్బందులు వస్తాయి..అయినా మురళీ మోహన్ జయభేరి సంస్థ ద్వారా 20 సినిమాలు నిర్మించారు. నేను హైటెక్ సిటీ కడితే..దాని పక్కన జయభేరి ఎస్టేట్స్ తో బ్రహ్మాండంగా నిర్మాణాలు చేశారు. 36 ఏళ్ల నుండి నిరంతరాయంగా అయ్యప్ప దీక్ష చేపట్టడం గర్వకారణం. మురళీమోహన్ ఒక అలుపెరగని వీరుడు. 11 వందల మంది పేద విద్యార్థులను డాక్టర్లు, ఇంజనీర్లుగా చేసి వారి జీవితాలు మార్చారు. 1978లో నేను, వెంకయ్యనాయుడు రాజకీయాల్లోకి వచ్చాం. అప్పట్లో వెంకయ్య నాయుడును చూస్తే అసెంబ్లీ గడగడలాడేది. 1984లో ఎన్టీఆర్ ను అప్రజాస్వామికంగా సీఎం పదవి నుండి తొలగిస్తే వెంకయ్యనాయుడు బీజేపీలో ఉన్నా ఎన్టీఆర్ కు అండగా ఉండి తిరిగి సీఎం అయ్యేదాకా నిలబడ్డారు. తీసుకున్న పదవులకే వన్నెతెచ్చిన వ్యక్తి వెంకయ్య నాయుడు. ఆయనకు పద్మవిభూషణ్ రావడం తెలుగుజాతికే గర్వకారణం. పట్టణాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి మంత్రిగా, ఉపరాష్ట్రపతిగా దేశానికి విశేషమైన సేవలందించారు. స్వర్ణభారతి ట్రస్టు ద్వారా నేటికీ బ్రహ్మాండంగా సేవలందిస్తున్నారు. గతంలో ఈ హైటెక్ సిటీ ప్రాంతంలో రాళ్లు ఎక్కువగా ఉండేవి..కనీసం జీపులు కూడా వచ్చేవి కాదు. అయినా ఇక్కడ హైటెక్ సిటీ నిర్మించాను. దేశంలోని నిష్ణాతులందరినీ పిలిచి వారి సూచనలు, సలహాలతో హైటెక్ సిటీ నిర్మించాం. బిల్డింగ్స్ అన్నీ పూర్తయ్యాక... హైటెక్ సిటీ నిర్మాణానికి ముందు ఈ ప్రాంతం ఎలా ఉందో తెలియడానికి రాక్ గార్డెన్ పెట్టాం. ఔటర్ రింగ్ రోడ్, జీనోమ్ వ్యాలీ, అంతర్జాతీయ విమానాశ్రయం హైదరాబాద్ కే తలమానికం . హైదరాబాద్‌ను నాలెడ్జ్ హబ్ గా మార్చిన ఘనత టీడీపీది. ఐటీ, ఫార్మా రంగం అంటే హైదరాబాద్ గుర్తొస్తుంది. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి...పీవీ నరసింహారావు ప్రధాని ఉన్నారు. దేశంలో మెరుగైన ఆర్థిక వ్యవస్థకు పీవీ కృషి చేశారు. ఇప్పుడు ఆయనకు భారతరత్న రావడం చాలా సంతోషం. నాడు పీవీ దూర దృష్టి వల్లే దేశ దశ, దిశ మారింది. ఆయన సంస్కరణలు లేకుంటే మనం ఈరోజు ఇలా కూర్చునేవాళ్లం కాదు. ప్రధాని మోదీ కూడా దేశాన్ని ప్రపంచ దేశాల్లో ప్రమోట్ చేస్తున్నారు. 2047 నాటికి ప్రపంచంలోనే అగ్రజాతిగా భారతీయులు ఉంటారు..అందులో తెలుగువారు 30 శాతం ఉంటారు. ఎక్కువ ఆదాయం ఆర్జించేవారిలో భారతీయులు ఉంటే..వారిలో తెలుగువారు ఎక్కువ ఉన్నారు. సంపద సృష్టించడం భారతీయులకు వారసత్వంగా వచ్చింది. సంపద సృష్టించడంతో పాటు దాంతో పేదరికాన్ని రూపుమాపాలి. గతంలో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ ద్వారా పేదరికాన్ని కొంత నిర్మూలించగలిగాం. కానీ ఇప్పుడు ప్రభుత్వం, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో పేదరికాన్ని రూపమాపవచ్చు. పేదరికంలేని తెలుగుజాతిని చూడాలన్నదే నా ఆశయం. మారుమూల గ్రామాల్లో పుట్టిన వారు ఇప్పుడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. మళ్లీ మీ గ్రామాల్లోని పేదరిక నిర్మూలన కోసం అంతా కష్టపడాలని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ■





చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### ఫేక్మోహన్రెడ్డి..!!

ఎన్నికలకు ముందే -అధికారపక్షం ఓటమిని పదేపదే అంగీకరిస్తుంది. బలోపేతమైన ప్రత్యర్థిని నిజాయితీగా ఎదుర్కోవడం అసాధ్యం కనుక -పక్కదార్లు వెతుక్కుంటోంది. అక్రమ, అన్యాయ, అనైతిక పద్ధతుల్లో దొంగదెబ్బకు సిద్ధపడటమంటే -గెలుపుపై గట్టి నమ్మకాన్ని కోల్పోవడమే. అందుకే వైసీపీ నాయకుడు జగన్ -టక్కు టమార గజకర్ణ గోకర్ణ విద్యలకు పదును పెడుతున్నాడు. అందులో ప్రధానంగా అబద్ధాలకు. అధికార పార్టీ చెప్తోన్న అబద్ధాలను.. అబద్ధాలని విసుగులేకుండా చెప్పాల్సిన దుస్థితి రాష్ట్రంలో ఉంది. సామాన్య పౌరులు విజ్ఞత ప్రదర్శించాల్సిన సమయమిది. లేదంటే.. ప్రజాస్వామ్యమే అబద్ధమైపోయే ప్రమాదముంది.

అబద్ధాన్ని నిజం చేయడానికి జగన్ ప్రయోగిస్తున్న మరో ఆయుధం -ఫేక్ వీడియోలు. ఈ విషయంలో వైసీపీ సాను చూసుకుని కిరాయి పేటీయం మూకలు -సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తూ పైత్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. ఏది నిజమో? ఏది అబద్ధమో తెలుసుకోలేనంతగా దిక్కుమాలిన ఫేక్ వీడియోలు తయారు చేయించి.. ప్రజలను అయోమయంలోకి నెడుతుంది. మొదటి నుంచీ ఫేక్ ప్రచారాన్ని నమ్ముకున్నది వైసీపీ. చంద్రబాబు ఢిల్లీ వెళ్లిన సందర్భంలో జగన్ పేటీయం మూక మరీ బరితెగించి ఫేక్ వీడియోలకు తెగబడింది. రాజకీయ మర్యాద గాలికొదిలేసి ఫేక్ వీడియోలతో వైసీపీ పొందుతున్న పైశాచిక ఆనందాన్ని చూసే చెప్పొచ్చు.. యుద్ధానికి ముందే విపక్షం ముందు జగన్ మోకరిల్లాడని. సీబీఐ కేసుల నుంచి తనను తాను కాపాడుకోడానికి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టి ప్రధాని మోదీ కాళ్లదగ్గర మోకరిల్లినదెవరో రాష్ట్ర ప్రజలకు తెలీంది కాదు. రెండురోజుల క్రితం -ఇండియా టుడే సర్వేలో టీడీపీకి 45శాతం, టీడీపీ-జనసేన కలిస్తే 52 శాతం, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి 54 శాతం ఓట్లు వస్తాయని పేర్కొంది. తక్షణం -వైసీపీ పేటీయం బ్యాచ్ రంగంలోకి దిగి.. దొంగ సర్వేల దుష్ప్రచారంతో ప్రజల్లో అయోమయం సృష్టించే ప్రయత్నం చేయడం.. ఓటమిని అంగీకరించడానికి మానసికంగా సిద్ధం కాలేకపోవడమే. అయితే -పేటీయం బ్యాచ్ రిపబ్లిక్ టీవీ పేరిట సర్వేను ప్రచారంలోకి తెచ్చినా.. రిపబ్లిక్ టీవీ లోగోకు బదులుగా హైదరాబాద్ కేంద్రంగా రవిప్రకాశ్ నిర్వహిస్తున్న ఆర్‌టీవీ లోగోను పెట్టి దొరికిపోయారు.

జగన్‌కి సొంత మీడియా ఉంది. పార్టీ తరపున సోషల్ మీడియా విభాగముంది. ఎన్నికల కోసం డిజిటల్ మీడియా విభాగాన్నీ ఏర్పాటు చేశారు. మరోపక్క -ఐప్యాక్ పని చేస్తోంది. ఇంకోపక్క -భారీ ప్యాకేజీలు చెల్లించి పేరుగొప్ప జాతీయ మీడియాతో ఫేక్ సర్వేలు విడుదల చేస్తున్నారు. ఇమేజ్ బిల్డప్‌కు జాతీయ మీడియాతో ఒప్పందాలు చేసుకున్నారు. ఇన్నికాదని -భారీ ముసుగు మీడియానూ వైసీపీ సిద్ధం చేసుకుంది. వందల కోట్ల రూపాయలు సుపారీ చెల్లించి.. -ఏకంగా 350 వరకు యూట్యూబ్ ఛానెళ్లు, 30 న్యూస్ వెబ్‌సైట్లను జగన్‌రెడ్డి అద్దెకు తీసుకున్నట్లు సమాచారం. విపక్షాలపై విషం చిమ్ముతూ డిజిటల్ కంటెంట్‌ను తయారు చేయానికి ప్రత్యేకంగా ప్రయివేట్ సైబర్ సైన్యముంది. దాన్ని ప్రసారం చేయాల్సిన బాధ్యత ముసుగు మీడియాది. ఇంతటి నెట్‌వర్క్‌ని సిద్ధం చేసుకున్నారంటే -ఎన్నికలు ఎదుర్కోడానికి వైసీపీ కాందాను వెన్నులో ఎంత వణుకుందో అర్థంకానిది కాదు. యూట్యూబ్ చానళ్లలో ప్రసారమయ్యే కంటెంట్‌పై సరైన నియంత్రణ లేదు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్ప, కంటెంట్ వచ్చి అబద్ధమన్న విషయం బయటకు రాదు. ఈలోగా జరగాల్సిన నష్టం జరుగుతుందన్నది వైసీపీ అనైతిక వ్యూహం.

అడ్డదారిలో అధికారం కోసం దిక్కుమాలిన సోషల్ మీడియాను సోపానం చేసుకున్నపుడే జగన్ నైతికంగా ఓడిపోయాడు. వైసీపీ ఫేక్ వీడియోల దురాగతాలను ప్రజలకు అర్థమైంది. ప్రజాస్వామ్యానికి మూలస్థంభంగా భావించే మీడియాను తనకు ఊడిగం చేసేందుకు ఉపయోగించుకుంటున్నపుడే -జగన్ తన ఓటమిని మరో కోణంలోనూ అంగీకరిస్తున్నారన్న విషయం తేటతెల్లమైంది. ఈ ధోరణి అరికట్టకపోతే, ప్రజాస్వామ్య వ్యవస్థకే పెనుముప్పు. ఈ అడ్డమైన అబద్ధాలు, ఫేక్ వీడియోలు, అరాచక అడ్డగోలు రాతలను ఆపడానికి, శిక్ష విధించడానికి ప్రత్యేక ప్రామాణిక సంస్థంటూ ఒకటి లేకపోవచ్చు. కాని -వైసీపీ ప్రదర్శిస్తోన్న వ్యూహాత్మక పైత్యంపై తీర్పు చెప్పడానికి సర్వసంపన్నమైన శక్తి ఒకటి రాష్ట్రంలో ఉంది. అదే -ప్రజా శక్తి. ఆ తీర్పుకు తిరుగులేదు. ఇదిచాలాదా..? ఓటమి భయంతో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్న జగన్మోహన్‌రెడ్డి... ఓటమి తరువాత చరిత్రలో ఫేక్మోహన్రెడ్డిగా మిగిలిపోతారనడానికి..

## మాటకు మాట



**జగన్ చేసిందేంటో, చంద్రబాబు ఏం చేశాడో చర్చిద్దాం.**

**- లోకేష్‌కు మంత్రి సీదిరి సవాల్**



**కామన్ మ్యాన్:**

ఏంటి చర్చించేది, తోటకూర కట్ట.

చంద్రబాబు ఎంతమంది బడుగులకు అడుగయ్యాడో చర్చిస్తావా? లేక మీ బాసు ఎంతమంది దళితుల్ని ఊచకోత కోశాడో చర్చిస్తావా?. బాబు ఎన్ని పథకాలు పెట్టాడో చర్చిస్తావా? లేక మీ బాసు ఎన్ని పథకాలు కోసేశాడో చర్చిస్తావా? బాబు ఎన్ని ప్రాజెక్టులు కట్టాడో చర్చిస్తావా? లేక మీ బాసు ఎన్ని ప్రాజెక్టులు ముంచేశాడో చర్చిస్తావా? బాబు సంపద సృష్టించటం గురించి చర్చిస్తావా? మీ బాసు సంపద పెంచుకోవటం గురించి చర్చిస్తావా? బాబు తెచ్చిన పెట్టుబడులపై చర్చిస్తావా? మీ బాసు తరిమేసిన పెట్టుబడిదారుల గురించి చర్చిస్తావా? బాబు విశ్వసనీయతపైనా? మీ బాసు విధ్వంసంపైనా? నీతో చర్చించడానికి పార్టీ యువనేత ఎందుకు సీదిరీ.. యువ కార్యకర్త చాలు. చెప్పు, టైమెప్పుడు? డేటెప్పుడు? ప్లేసెక్కడ?

# దిక్కులు పిక్కటిల్లేలా..

- నేటినుంచి లోకేష్ శంఖారావం..
- జగన్ సర్కారు అరాచకంపై యుద్ధభేరి
- యువనేత పర్యటన ఉత్తరాంధ్ర నుంచి..
- యువగళం సాగని ప్రాంతాలే ప్రాధాన్యం
- రోజుకు 3 సెగ్మెంట్లలో కేడర్‌తో భేటీలు
- ఎన్నికల సమాయత్తానికి దిశా నిర్దేశం



కనుచూపుమేరలో ఎన్నికలున్న తరుణంలో -శంఖారావం పూరిస్తున్నాడు యువనేత లోకేష్. దిక్కులు పిక్కటిల్లేలా. ప్రత్యర్థి మూకల నెత్తిన పిడుగులు పడేలా. అబద్ధాలు, మాయోపాయాలతో దొడ్డిదారిన అధికారం అందిపుచ్చుకోడానికి కుతంత్రాలు పన్నుతున్న బీరువుల ఊపిరాగేలా.! అప్పుడు యువనేతది ఆవేశం. ఓటమితో నిరుత్సాహపడిన పార్టీని తట్టిలేపే సాహసం. అదే యువనేతది ఇపుడు -వ్యూహం. మైళ్లకు మైళ్లు నడవటమే కాదు, మెదళ్లను కదిలించే చైతన్యం. 'పాలబుగ్గల పిల్లాడికి రాజకీయాలా?' అంటూ గేలిచేశాయి ఆనాటి మూకలు. 'అతని దూరాలోచన అందుకోవడం కష్టం' అంటూ చేతులెత్తేస్తున్నాయి ఈరోజు అదే మూకలోని తలపండిన మెదళ్లు.

ఇంచుమించు ఏడాది క్రితం..

యువగళంతో -ప్రత్యర్థిమూకల గుండెల్లో సింహస్వప్నమయ్యాడు యువనేత లోకేష్. పదిమందితో మొదలైన యువగళం పదడుగులు సాగేసరికి ఆగిపోతుందనుకున్నారు ప్రత్యర్థులు. యాత్ర మొదలైంది. పది రోజులు సాగేసరికి నీరసపడుతుందనుకున్నారు. యాత్ర కొనసాగింది. ఆనాడు యువనేతను గేలి చేసిన ప్రత్యర్థి మూకలే -యాత్ర సాగిన తీరును నిశ్చేష్టులై చేతలుడిగి చూస్తూండిపోయారు. యువగళం పాద యాత్ర పక్షాలు దాటింది. మాసాలను అధిగమించింది. రాయీ రప్పా, పుల్లా పుడకా, నీరూ నిప్పూ దాటుకుంటూ.. ఊళ్లకు ఊళ్లు, మండలాలు, జిల్లాలు దాటుకెళ్తూ.. అప్రతిహతంగా సాగింది. ఆదిలో అడుగులు వేయడానికి తటపటాయించిన తెదేపా శ్రేణులు సైతం.. పసుపుచొక్కాలు తొడిగారు. తలపాగాలు బిగించారు. మహా సంకల్పంతో సాగిపోతున్న 'యాత్ర'లో పాదం మోపారు. అగ్రసేనానిగా యువనేత ముందు నిలిస్తే.. శత్రుమూకను దునుమాడేందుకు దుమ్మురేపుకుంటూ పార్టీ సేన కదంతొక్కింది. అప్పుడు మొదలైంది -ప్రత్యర్థి మూకల గుండెల్లో గుబులు. అనాటినుంచీ ఆ దృశ్యం గుర్తొచ్చినపుడల్లా.. ప్రత్యర్థి మూకలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నాయి.

ఇంచుమించు ఏడాది తరువాత..

కనుచూపుమేరలో ఎన్నికలున్న తరుణంలో -శంఖారావం పూరిస్తున్నాడు యువనేత లోకేష్. దిక్కులు పిక్కటిల్లేలా. ప్రత్యర్థి మూకల నెత్తిన పిడుగులు పడేలా. అబద్ధాలు, మాయోపాయాలతో దొడ్డిదారిన అధికారం అందిపుచ్చుకోడానికి కుతంత్రాలు పన్నుతున్న బీరువుల ఊపిరాగేలా..! అప్పుడు యువనేతది ఆవేశం. ఓటమితో నిరుత్సాహపడిన పార్టీని తట్టిలేపే సాహసం. అదే యువనేతది ఇపుడు -వ్యూహం. మైళ్లకు మైళ్లు నడవటమే కాదు, మెదళ్లను కదిలించే చైతన్యం. 'పాలబుగ్గల పిల్లాడికి రాజకీయాలా?' అంటూ గేలిచేశాయి ఆనాటి మూకలు. 'అతని దూరాలోచన అందుకోవడం కష్టం' అంటూ చేతులెత్తేస్తున్నాయి ఈరోజు అదే మూకలోని తలపండిన తలలు.

యువగళంతో పాదం కలిపే అవకాశం మాకు రాలేదంటూ యువనేత వద్ద గగ్గోలు పెట్టిన శ్రేణుల్ని ఉత్సాహపర్చడానికి, ఉత్తేజపర్చడానికి... ఆనాడు తిరగని ప్రాంతాలను శంఖారావంతో కవర్ చేస్తున్నాడు యువనేత. యువగళానికి -కొద్ది రోజుల విరామం తరువాత టీడీపీ యువనేత నారా లోకేష్ మరోసారి ప్రజాక్షేత్రంలోకి వస్తున్నాడు. జగన్మోహన్‌రెడ్డి అరాచకపాలనపై ప్రజాచైతన్యమే లక్ష్యంగా నేటినుంచి "శంఖారావాని"కి శ్రీకారం చుట్టారు. రానున్న ఎన్నికలకు పార్టీ కేడర్‌ను కార్యోన్ముఖులను చేసే లక్ష్యంతో ఈసారి యువనేత పర్యటన సాగనుంది. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి ప్రారంభంకానున్న శంఖారావం యాత్ర ప్రతిరోజూ 3 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాగనుంది. ఉత్తరాంధ్రలో 11 రోజులపాటు 31 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ యాత్ర సాగుతుంది. నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమంలో రానున్న ఎన్నికలకు సంబంధించి వార్డుస్థాయి నుంచి నియోజకవర్గస్థాయి వరకు నాయకులు, కార్యకర్తలకు లోకేష్ దిశానిర్దేశం చేస్తాడు. ప్రభుత్వ వైఫల్యాలు, దోపిడీ విధానాలను ప్రజల్లో ఎండగట్టడం, అదే సమయంలో వివిధవర్గాలకు భరోసా కల్పిస్తూ అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ కార్యక్రమాలపై ప్రజలను చైతన్యవంతం చేయడం, రానున్న ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలను ఏవిధంగా ఎదుర్కోవాలనే అంశాలపై కార్యకర్తలను లోకేష్ సమాయత్తం చేస్తాడు. నిర్ణీత రూట్ మ్యాప్ ప్రకారం ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం యువనేత లోకేష్ ఆయా నియోజకవర్గ కేంద్రాలకు వెళ్లి కేడర్‌తో సమావేశమవుతారు. 58 నెలలుగా ఉత్తరాంధ్రలో జగన్ అండ్ కో చేసిన విధ్వంసం, ఆయా నియోజకవర్గాల్లో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి అధికారంలోకి వచ్చాక చేపట్టాల్సిన చర్యలపై సమావేశంలో చర్చిస్తారు. శంఖారావం యాత్ర సందర్భంగా వైసీపీ పాలనలో తప్పుడు కేసులు, వేధింపులకు గురైన కార్యకర్తలు, వివిధవర్గాల ప్రజలకు యువనేత లోకేష్ భరోసా కల్పిస్తారు.

### యువనేత నారా లోకేష్ తొలిరోజు శంఖారావం షెడ్యూల్

**ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఉదయం:**

| | |
|---|---|
| 10.30 | ఇచ్ఛాపురం రాజావారి గ్రౌండ్స్‌నుంచి శంఖారావానికి శ్రీకారం. |
| 10.40 | బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారంటీ, టీడీపీ యాప్‌లో ప్రతిభావంతులకు లోకేష్ అభినందన. |
| 10.50 | టీడీపీ ఇన్‌ఛార్జి బెందాళం అశోక్ ప్రసంగం. |
| 10.55 | శంఖారావం సభలో యువనేత లోకేష్ ప్రసంగం. |
| 11.15 | పార్టీ కేడర్‌తో లోకేష్ ముఖాముఖి. |
| 11.25 | సూపర్ -6 కిట్లు అందజేయనున్న లోకేష్ |
| 11.28 | పార్టీ కేడర్‌తో ప్రతిజ్ఞ చేయించనున్న లోకేష్. |
| 11.29 | పార్టీకేడర్‌తో యువనేత లోకేష్ సెల్ఫీ. |
| 12.30 | యువనేత లోకేష్ పలాస సెగ్మెంట్‌కు చేరిక. |
| 12.30 | కేదారిపురంలో భోజన విరామం. |

**పలాస అసెంబ్లీ నియోజకవర్గంలో మధ్యాహ్నం:**

| | |
|---|---|
| 2.30 | బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారంటీ, టీడీపీ యాప్‌లో ప్రతిభవంతులకు లోకేష్ అభినందన. |
| 2.50 | పలాస ఇన్‌ఛార్జి గౌతు శిరీష ప్రసంగం. |
| 2.55 | యువనేత నారా లోకేష్ ప్రసంగం. |
| 3.15 | పలాస నియోజకవర్గ పార్టీ కేడర్‌తో ముఖాముఖి. |
| 3.25 | సూపర్ -6 కిట్లు అందజేయనున్న లోకేష్ |
| 3.28 | పార్టీ కేడర్‌తో ప్రతిజ్ఞ చేయించనున్న లోకేష్. |
| 3.29 | పార్టీ కేడర్‌తో యువనేత లోకేష్ సెల్ఫీ. |
| 4.10 | యువనేత లోకేష్ టెక్కలి చేరిక. |

**టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గంలో సాయంత్రం**

| | |
|---|---|
| 5.00 | బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారంటీ, టీడీపీ యాప్‌లో ప్రతిభావంతులకు లోకేష్ అభినందన. |
| 5.20 | సెగ్మెంట్‌ఇన్‌ఛార్జి అచ్చెన్నాయుడు ప్రసంగం. |
| 5.25 | యువనేత నారా లోకేష్ ప్రసంగం. |
| 5.45 | పార్టీ కేడర్‌తో లోకేష్ ముఖాముఖి. |
| 5.55 | సూపర్ -6 కిట్లు అందజేయనున్న లోకేష్ |
| 5.58 | పార్టీ కేడర్‌తో ప్రతిజ్ఞ చేయించనున్న లోకేష్. |
| 5.59 | పార్టీ కేడర్‌తో యువనేత సెల్ఫీ |
| 6.45 | నరసన్నపేట సెగ్మెంట్ జమ్ముకు లోకేష్ చేరిక |
| 7.00 | జమ్ము గ్రామశివార్లలో బస |

# ప్రముఖ విద్యావేత్త నారాయణ స్మగ్లరా?

- ఆయన ఇంట్లో జరిగిన దాడులు రాజకీయ కక్ష ప్రేరితం
- జగన్‌రెడ్డి వ్యక్తిగత కక్షకు పరాకాష్ట
- జగన్ పగ ఇంకా చల్లారినట్లు లేదు
- నారాయణ ఇంట్లో దాడులపై టీడీపీ నేత షరీఫ్ మండిపాటు

అమరావతి: తెలుగుదేశం పార్టీ నాయకుడు, మాజీమంత్రి నారాయణ ఇంట్లో సోదాల పేరుతో పోలీసులు చేసిన అరాచకం జగన్‌రెడ్డి వ్యక్తిగత కక్షకు పరాకాష్టగా చెప్పుకోవచ్చని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఎ షరీఫ్ అన్నారు. తెలుగుదేశం పార్టీలో నాయకుడిగా ఉండడమే నారాయణ చేసిన తప్పా అని ప్రశ్నించారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో షరీఫ్ మాట్లాడుతూ నారాయణ ఇంట్లో దాడులు అమానుషమన్నారు. నారాయణపై జగన్‌రెడ్డికి ఇంకా పగ తీరినట్టు లేదు. అంత భారీ సంఖ్యలో పోలీసులను మోహరించి దాడులు చేయించటానికి నారాయణ ఏమైనా స్మగ్లరా అని షరీఫ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు ఉత్తర్వులు లేకుండా 5గురు డీఎస్పీలు, 8మంది సీఐలు, వంద మంది పోలీసులతో నారాయణ ఇంటిని సోదా చేయడం అక్రమమని షరీఫ్ విమర్శించారు.

### వ్యవస్థల్ని వాడుకుంటున్నారు

ప్రతిపక్ష పార్టీ నాయకులను వేధించడానికి వ్యవస్థల్ని ఒక అస్త్రంగా ప్రభుత్వం వాడుకుంటోంది. అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందనడానికి నారాయణ ఇంట్లో సోదాలే నిదర్శనం. ప్రతిపక్ష నాయకులను భయాందోళనలకు గురిచేసేందుకు వ్యవస్థల్ని ప్రయోగిస్తున్నారు. ఇలాంటి చర్యలతో వైసీపీ ప్రభుత్వం వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తోందని షరీఫ్ మండిపడ్డారు.

### మాజీ మంత్రి నారాయణపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కక్ష తీరలేదు

జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటినాటి నుంచి నేటి వరకు ప్రతిపక్ష నేతలపై వేధింపులు కొనసాగిస్తూనే ఉన్నారు. మొదట నారాయణ విద్యా సంస్థలపై దాడులు చేసి అక్రమ కేసులు పెట్టారు. ఆ తరువాత రాజధానిలో అక్రమంగా భూముల కొనుగోళ్లు అంటూ కేసులు పెట్టారు. ఇవేవీ నిరూపించలేకపోయారు. ఇప్పుడు నారాయణ ఇంటిలోకి వెళ్లి సోదాలు జరిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా అధికారులు నారాయణ ఇంట్లో ఎలా సోదాలు జరుపుతారు? అధికారులు అక్రమంగా నారాయణ ఇంటిలోకి ఎలా వెళతారని షరీఫ్ ప్రశ్నించారు.

### జగన్ మాట వింటే అధికారులు బలవక తప్పదు

జగన్‌రెడ్డి చెప్పినట్లు వింటే రాబోయే రోజుల్లో అధికారులు బలవక తప్పదు. నారాయణ ఏమైనా



తీవ్రవాదా? ఆయన ఇంట్లో సోదాలు జరపాల్సిన అవసరమేంటి? ఇంట్లో అంత కష్టపడి సోదాలు జరిపారు. ఏం దొరికాయో తెలపాలి. నారాయణ నెల్లూరు నుంచి పోటీ చేయబోతున్నాడని ఆయనను ఇప్పటినుంచే భయభ్రాంతానికి గురిచేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో గెలవలేక ఇప్పటి నుంచే ప్రతిపక్ష నేతల్ని బెదిరిస్తున్నారు. అధికారం కల్పోతున్నా జగన్ రెడ్డికి ఇంకా బుద్ధి రాలేదు. జగన్మోహన్ రెడ్డి భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. నారాయణ భార్యని హౌస్ అరెస్టు చేశారు. నారాయణ ఇంటిలోని మంచాలను ధ్వంసంచేశారు. నారాయణ ఇంటిలో ఎటువంటి మాదకద్రవ్యాలు, ధనం లభిచలేదు, అనవసరంగా దాడులు జరపడం ఎంతవరకు సబబని షరీఫ్ ప్రశ్నించారు.

### నెల్లూరును అభివృద్ధి చేసినవ్యక్తి నారాయణ

2014నుండి 2019 వరకు నెల్లూరు నగరాన్ని నారాయణ ఎంతో అభివృద్ధి చేశారు. రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించారు. నెల్లూరు జిల్లా అభివృద్ధికి వందలాది కోట్లు ఖర్చు చేశారు. నెల్లూరు స్వరూపాన్నే మార్చేశారు. నారాయణను ఎందుకు ఓడించామా అని నెల్లూరు వాసులు పాశ్చాత్తాపం చెందుతున్నారు. ఇప్పుడు ఆయనను గెలిపించడానికి నెల్లూరు జిల్లా ప్రజలు సంసిద్ధంగా ఉన్నారు. అందరూ ఈసారి నారాయణ గెలవాలి అని అనుకుంటున్నారు. ఆధారాలు లేని ఆరోపణలు చేసి నారాయణ ఇంటిపై దాడి చేశారని షరీఫ్ అన్నారు.

### విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంచుతున్న నారాయణ

స్కూళ్లు, కాలేజీలు, మెడికల్ కాలేజీలు స్థాపించి నారాయణమంచి పేరు గడించారు. మంచి విద్యా సంస్థలను స్థాపించి పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారు. కింది నుండి కష్టపడి ఒక ఉన్నతస్థాయికి వచ్చిన వ్యక్తి నారాయణ. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను కాపాడుతూ వస్తున్నారు. బడుగు, బలహీనవర్గాలకు చెందిన పిల్లలకు ఫీజుల్లో రాయితీలిస్తూ విద్యా వ్యాప్తికి ఇతోధికంగా తోడ్పడుతున్నారు. నిజాయితీ, నిబద్ధత కలిగిన వ్యక్తి నారాయణ. నారాయణ దాదాపు 2 దశాబ్దాలుగా టీడీపీలో ఉండి చంద్రబాబుకు అత్యంత విశ్వాసపాత్రుడిగా ఉన్నారు. పార్టీ కేడర్ ను ప్రోత్సహిస్తూ వస్తున్నారు. ఆయన పార్టీకి చాలా సహకరిస్తూ వస్తున్నారు. పార్టీ ప్రతిష్ట పెంచేందుకు కృషి చేస్తున్నారని షరీఫ్ చెప్పారు.

## వైసీపీ పాలనలో హిందూ మత ప్రతిష్టను దిగజార్చుతున్నారు

**- ధ్వజమెత్తిన బుచ్చి రాంప్రసాద్**

అమరావతి: వైసీపీ పాలనలో హిందూ మత ప్రతిష్టను దిగజార్చుతున్నారని టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ మండిపడ్డారు. ఒకవైపు దేవాలయాలను ధ్వంసం చేస్తూ మరోవైపు భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీశైలం దేవస్థానం ప్రసాదంలో ఎముక వచ్చిన ఘటన జరిగి 24 గంటలు గడుస్తున్నా.. ఇంతవరకు బాధ్యులైన వారిపై ఎలాంటి చర్యలు లేవు. గతంలో టీటీడీలో ఎన్నో అపరాధాలు జరిగాయి. ఇప్పుడు శ్రీశైలం ప్రసాదంలో ఎముక వచ్చింది. ఇన్ని ఘటనలు జరుగుతున్నా దేవాదాయశాఖ ఎందుకు పట్టించుకోవడం లేదు? ప్రముఖ దేవాలయాల్లో అన్యమత ప్రచారం జరుగుతున్నా చర్యలు తీసుకోకుండా ఉదాశీనంగా వ్యవహరిస్తున్నారు. సలహాదారులకు క్రమం తప్పకుండా జీతాల రూపంలో వందల కోట్లు దోచిపెడుతున్న ప్రభుత్వం.. దేవాలయాల నిర్వహణకు, అర్చకుల వేతనాలకు నిధులు ఇవ్వకపోవడం దుర్మార్గం. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం, శ్రీశైలం, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయాల ప్రతిష్ట దిగజార్చేలా జగన్ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. పాలనా వ్యవహారాల్లో వైసీపీ నేతల జోక్యం వల్లనే ఇటువంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. టీటీడీలో టికెట్లు, టెండర్లలో జరిగిన



అక్రమాల వెనక వైసీపీ నేతల ప్రమేయం లేదా? విజయవాడ కనక దుర్గమ్మ దేవాలయంలో మూడు సింహాలు పోయి మూడేళ్లయినా నిందితులను పట్టుకోకపోవడం ప్రభుత్వ అసమర్థత కాదా? మహా కుంభాభిషేకాన్ని కూడా రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడానికి వైసీపీ నేతలు ప్రయత్నం చేయలేదా? అన్యమతస్థుడిని టీటీడీ చైర్మన్ గా పెట్టి భక్తుల మనోభావాలు దెబ్బతీయలేదా? విజయవాడ కనకదుర్గ అమ్మవారి చీరలు మాయం అవటం వెనక వైసీపీ నేతల ప్రమేయం ఉన్నా చర్యలు తీసుకోకపోవడం నిజం కాదా? దేవాలయాల నిధులను స్వప్రయోజనాలకు వాడుకుంటుంది వైసీపీ నేతలు కాదా? హిందువులు అంటే సీఎం జగన్ రెడ్డికి ఎందుకు అంత చిన్నచూపు. శ్రీశైలం ఘటనపై వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బుచ్చి రాంప్రసాద్ డిమాండ్ చేశారు.

## కుక్క కాటు... చెప్పు దెబ్బ

**నీలివార్త**

నాలుగు అక్షౌహిణిల సేన నామీద దాడి చేస్తుంది.
నేను ఒక్కడినే.. ప్రత్యర్థులపై ప్రజాబలంతోనే యుద్ధం చేస్తా.

**నిప్పులాంటి నిజం**



### "సింగిల్ సింహం ఒట్టిదే".
### 18 అక్షోహిణిల మాఫియా పొత్తుతో జగన్.

***బలమైన బీజేపీ కూడా అనేక పార్టీలతో ఎందుకు పొత్తుపెట్టుకొంటు న్నది? మోడీ బలహీనమైన నాయకుడు కాదు కాదా? యూపీఏ బలహీనంగానే వుంది కదా? అయినా మోడీ ఎందుకు పొత్తులు పెట్టుకొంటున్నాడు?***

***కాంగ్రెస్ పొత్తులతో యూపీఏ నడుపుతోంది- కమ్యూనిస్టులు పొత్తులతో కేరళలో ప్రభుత్వం నడుపుతున్నారు.***

***వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి కూడా పొత్తులు పెట్టుకొన్నది వాస్తవం.***

*జగన్‌తో బహిరంగంగా పొత్తులు పెట్టుకోవడానికి ఏ పార్టీ ముందుకు రావడం లేదు ఎందుకు? జగన్ కుంభకోణాలు, నేరాల ముద్ర పడుతుందని, ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఏ పార్టీ వైసీపీ దగ్గరకు వెళ్లడం లేదనేది నిజం.*

*జగన్ సింగిల్ సింహం అనేది ఒట్టిదే. 18 అక్షౌహిణిల మాఫియా మద్దతుతో జగన్ వున్నాడు.*

- *ఇతర రాష్ట్రాల్లో జగన్‌కు దత్తత తండ్రులున్నారు.*
- *లక్షల కోట్ల దోపిడీ సొమ్ము ఉంది.*
- *పీపాలకు పీపాలు నాసిరకం మద్యం.*
- *కళంకిత ప్రభుత్వ సిబ్బంది.*
- *అధికార బలంతో లొంగదీసుకొన్న మీడియా, కిరాయి మేధావుల గుంపు, కోకొల్లలుగా ప్రభుత్వ యాడ్స్.. ఇలా 18 అక్షౌహిణిల మాఫియా పొత్తుతో అరాచకం చేస్తూ అందరూ కలిసి నాపైకి వస్తున్నారని జగన్ అబద్ధాలు చెబుతున్నాడు. నేను ఒంటరినంటూ సానుభూతి డ్రామాతో మరోసారి ప్రజల్ని మోసగించే జగన్నాటకం ఆడుతున్నాడు. కోడికత్తి, బాబాయి గొడ్డలి వేటుపై సానుభూతి డ్రామాలకు ఒకసారి మోసపోయిన జనం ఈసారి తెడ్డుకాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు.*

*ప్రస్తుతం దేశంలో పొత్తుల యుగం నడుస్తుంది. ఒంటెత్తు పోకడలు చెల్లవు.*

*రాష్ట్రాన్ని దివాలా తీయించాడు. చితికిపోయిన జనం చంద్రబాబుపై గంపెడు ఆశతోవున్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే కొత్త ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వ మద్దతు ఎంతో అవసరం. చంద్రబాబునాయుడు ఆకర్షించే పెట్టుబడులకు కేంద్రం అడ్డుపడే స్థితి ఉండకూడదంటే పొత్తులు అవసరం. జగన్ ఎన్నికల అక్రమాన్ని ఎదుర్కోవాలంటే కేంద్రం తోడ్పాటు అవసరం వున్నది.*

*2014-19 మధ్య తెలుగుదేశం ఎన్డీయేలో వున్నా ముస్లింలకు, క్రిస్టియన్లకు చంద్రబాబునాయుడు చేసిన మేలు అందరి అనుభవంలో వున్నది. జగన్ మైనారిటీలకు నమ్మక ద్రోహం చేశారు. కనుక వారు ఏ పార్టీకైనా ఓటు వేస్తారుగానీ జగన్‌కు మాత్రం వేయరు. చంద్రబాబునాయుడుతోనే మైనారిటీ అభివృద్ధి.. సంక్షేమం ..రక్షణ సాధ్యం అనేది రుజువైన సత్యం.*

*రెచ్చగొట్టి మిత్రభేదం సృష్టించి తిరిగి రాష్ట్రాన్ని దోచుకోవాలని జగన్ అబద్ధాల కాలుష్యం వెదజల్లుతున్నాడు. ఈసారి అతని ట్రాప్‌లో పడేవారు ఎవరూ లేరనేది సత్యం.*

# జగన్‌రెడ్డి ద్రోహాన్ని గుర్తించిన దళితులు

## సర్వేలో వెల్లడైన భారీ వ్యతిరేకత - చంద్రబాబు చేసిన మేలును తలుచుకుంటున్న దళితులు

**- 29 దళిత స్థానాల్లో 20 చోట్ల గెలుపుబాటలో తెదేపా**

**- కేవలం ఆరు చోట్లే వైసీపీకి అనుకూలం**

**- దళితుల మూడ్‌ను వెల్లడించిన పయనీర్ సర్వే**

అమరావతి: అందర్నీ కొంతకాలం మోసం చేయవచ్చు. కొందర్ని కొంత కాలం బురిడీ కొట్టించవచ్చు, అందర్నీ ఎల్లకాలం మోసగించలేరు అన్నది ఒక ప్రసిద్ధ సామెత. ఇది ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తీరుకు అద్దం పడుతుంది.

గత ఎన్నికల ప్రచారంలో మాయమాటలు చెప్పి, దొంగ ముద్దులు పెట్టి, ఆకాశాన్ని మీ చేతుల్లో పెడతాను ఒక్క ఛాన్సివ్వండని ప్రాధేయపడి అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పి అన్ని వర్గాల ప్రజలను వంచనకు గురి చేసి అనతి కాలంలోనే అప్రతిష్టను మూటగట్టుకొని ఓటమి అంచున కొట్టుమిట్టాడుతూ... స్వయంకృత అపరాధాలకు మూల్యం చెల్లించడానికి సిద్ధంగా ఉన్నాడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. ఆయనకు వచ్చే ఎన్నికల్లో పరాజయం తప్పదంటూ.. ఒకదాని తర్వాత ఒకటి పలు సర్వేలు వెల్లడి చేస్తున్నాయి. తాజాగా విడుదలైన ఇండియా టుడే-సీ ఓటర్ సర్వేలో ఒంటరిగా పోటీ చేసినా తెదేపా 17 లోక్‌సభ స్థానాలు గెలుచుకుంటుందని వెల్లడించి, జనసేన ఓట్లతో కలిపి రానున్న ఎన్నికల్లో ప్రభంజనం సృష్టిస్తారని స్పష్టం చేసింది. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలతో జగన్‌రెడ్డి నిద్రలేని రాత్రులు గడుపుతున్నాడని అందరూ అనుకుంటున్నారు.

### దళిత స్థానాల్లో సీన్ పూర్తిగా రివర్స్

రాష్ట్ర శాసనసభలో 29 స్థానాలు దళితులకు రిజర్వ్ చేయబడగా 2019 ఎన్నికల్లో 28 చోట్ల జగన్‌రెడ్డి పార్టీ గెలవగా ఒక్క కొండపిలోనే తెలుగుదేశం విజయం సాధించింది. అయితే..ఇటీవల విడుదలైన ఒక సర్వే ఫలితాల మేరకు దళితులు ఎక్కువగా ఉండే ఈ స్థానాల్లో మూడ్ పూర్తిగా రివర్స్ అయ్యిందని, గత ఐదేళ్లుగా దళితులకు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చేసిన ద్రోహం పట్ల వారు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని...గతంలో వారికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు చేసిన మేలును గుర్తు చేసుకొని త్వరలో జరగనున్న ఎన్నికల్లో వారు పూర్తిగా తెలుగుదేశం వైపు మొగ్గు చూపుతున్నారని వెల్లడైంది.

పయనీర్ పోల్ స్ట్రాటజీస్ ప్రైవేట్ లిమిటేడ్ అనే సంస్థ రాష్ట్రంలోని మొత్తం 175 శాసనసభ నియోజకవర్గాల్లో ఇటీవల సర్వే నిర్వహించి...రానున్న ఎన్నికల్లో తేదేపా-జనసేన కూటమి భారీ విజయాన్ని సాధిస్తుందని, జగన్‌రెడ్డి పార్టీకి 40కి అటుఇటుగా మాత్రమే సీట్లు వస్తాయని తెలిపింది. ఈ ట్రెండ్‌ను పలు జాతీయ, రాష్ట్రీయ స్థాయి సంస్థలు నిర్ధారిస్తున్నా..29 దళిత నియోజకవర్గాల్లో నెలకొని ఉన్న జగన్ వ్యతిరేకతను పయనీర్ సర్వే బహిర్గతం చేసింది.

### దీలా పడిన వైసీపీ

గత ఎన్నికల్లో ఈ 29 స్థానాల్లో 28 చోట్ల విజయం సాధించి అధికారంలోకి దూసుకువచ్చిన జగన్‌రెడ్డి పార్టీ త్వరలో జరగనున్న ఎన్నికల తరుణంలో దళితుల్లో తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకొని భారీ పరాజయం వైపు నడుస్తోందని పయనీర్ సర్వే తెలిపింది. ప్రతిపక్ష తేదేపా 13 అసెంబ్లీ స్థానాల్లో విజయం వైపు దూసుకెళుతూ మరో 10 చోట్ల వైసీపీకి గట్టి పోటీ ఇస్తోందని, అధికార పార్టీ కేవలం ఆరు చోట్ల మాత్రమే ముందంజలో ఉందని వెల్లడించింది. మెజార్టీ స్థానాల్లో తెదేపా పట్ల దళితులు సానుకూలంగా ఉండడంతో...పోటాపోటీ స్థానాల్లో ఎక్కువ చోట్ల తెదేపా గెలిచే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ సర్వే ప్రకారం 29 దళిత స్థానాల్లో 20 చోట్ల తెదేపా విజయం సాధించవచ్చని వారి భావన.

**తెదేపా గెలిచే సీట్లు :** రాజాం, కొవ్వూరు, గోపాలపురం, అమలాపురం, పి.గన్నవరం, రాజోలు, చింతలపూడి, నందిగామ, ప్రత్తిపాడు, వేమూరు, ఎర్రగొండపాలెం, కొండెపి, గూడూరు

**పోటాపోటీ స్థానాలు:** పాయకరావుపేట, పామర్రు, తిరువూరు, తాడికొండ, సంతనూతలపాడు, గంగాధర నెల్లూరు, పూతలపట్టు, రైల్వేకోడూరు, బద్వేల్, సూళ్లూరుపేట

**వైసీపీ ముందంజలో ఉన్న స్థానాలు:** పార్వతీపురం, సత్యవేడు, శింగనమల, మడకశిర, నందికొట్కూరు, కోడుమూరు

తెదేపా పట్ల ఎందుకీ సానుకూలత?

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నుంచి ఎంతో ఆశించిన దళితులు పూర్తిగా వంచనకు గురైనారు. ఇతర వర్గాలకు అందించే లబ్ధి మాత్రమే వారికి వైసీపీ ప్రభుత్వం అందజేసింది కానీ...దళితుల ప్రత్యేక ఆర్థిక, సామాజిక పరిస్థితుల నేపథ్యంలో వారికంటూ ప్రత్యేక పథకాలు ఏమీ లేవు. పైగా..జగన్‌రెడ్డి ఈ ఐదేళ్ల పాలనలో ఇంతకుముందు కనీవినీ ఎరుగుని స్థాయిలో దళితులపై 11 వేలకు పైగా దాడులు జరిగాయి. 188 మంది దళితులు హత్య చేయబడ్డారు. జగన్ పాలనలో వారానికి నలుగురు దళితులు హత్యలకు, ఆరుగురు హత్యాయత్నాలకు, రోజుకు ఇద్దరు దళితులు దాడులకు, వారానికి ముగ్గురు దళిత మహిళలు అత్యాచారాలకు గురయ్యారు. పలువురు దళిత యువకులు తీవ్ర అవమానాలకు గురయ్యారు. కొన్ని చోట్ల దళిత యువకులపై వైసీపీ వారు మూత్ర విసర్జన చేసి బహిరంగంగా తీవ్రంగా అవమానించడాన్ని చూసి అన్ని వర్గాల ప్రజలు నిర్ఘాంతపోయారు. ఇన్ని జరిగినా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఒక్క సంఘటన పట్ల అయినా స్పందించి, ఖండించి, ఇకముందు ఎట్టి పరిస్థితుల్లో అట్టి దాడులు, అవమానాలు జరిగితే సహించేది లేదని హెచ్చరించలేదు. అలా చేసి ఉంటే అటువంటి దురాగతాలు పునరావృతం అయి ఉండేవి కావు.

అవకాశం దొరికినప్పుడల్లా నా ఎస్సీలు అంటూ హృదయాంతరాళలో నుండి కాకుండా పెదవుల చివరి నుండి మాట్లాడే జగన్‌రెడ్డి... దళితుల సంరక్షణ కోసం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఆయన దళిత వ్యతిరేక పెత్తందారీ మానసికతకు అద్దం పడుతుందని పరిశీలకులు, సామాజిక వేత్తల అభిప్రాయం. ఈ మానసికతతోనే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి దళితుల కోసం ఎటువంటి ప్రత్యేక సహాయ కార్యక్రమాలు రూపొందించలేదని... నలుగురితో నారాయణ అన్నట్లుగా వారి పట్ల నిర్దయతో వ్యవహరిందాడని వారు అంటున్నారు. రాజధాని అమరావతిలోని కొందరి దళితులపైనే అట్రాసిటీ చట్టాన్ని ప్రయోగించి జగన్‌రెడ్డి వారిని జైలుకు పంపడం, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించడం, ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేయడాన్ని వారు గుర్తు చేస్తున్నారు.

జగన్‌రెడ్డి దళిత వ్యతిరేక మానసికతకు భిన్నంగా గతంలో చంద్రబాబు దళితుల ప్రయోజనాల కోసం పలు ప్రత్యేక పథకాలు రూపొందించి పటిష్టంగా అమలుపరిచారు. వారి కాళ్ల మీద వాళ్లు నిలబడడానికి పలు చర్యలు చేపట్టారు. ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేసి అటువంటి పలు కార్యక్రమాలకు చేదోడుగా నిలిచారు. దళిత యువతను కూడా ఉన్నత చదువుల కోసం విదేశాలకు పంపాలనే ఉద్దేశ్యంతో అంబేద్కర్ విదేశీ విద్య వంటి కార్యక్రమాన్ని రూపొందించి పటిష్టంగా అమలు చేశారు. గౌరవ ప్రదమైన జీవనాన్ని గడిపేందుకు పలువురు దళిత యువకులకు ఇన్నోవా కార్లు అందజేశారు. నాణ్యమైన విద్య కోసం బెస్ట్ అవైలబుల్ స్కూళ్లను దళితులకు చంద్రబాబు అందుబాటులోకి తెచ్చారు. ఇటువంటి 27 ప్రత్యేక పథకాలను ఒక్క కలం పోటుతో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రద్దు చేసి ఆయన దళిత వ్యతిరేక మానసికతను బట్టబయలు చేసుకున్నారు.

అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు ఉమ్మడి రాష్ట్ర శాసనసభ మొదటి మహిళా స్పీకర్‌గా శ్రీమతి కావలి ప్రతిభా భారతిని, లోక్‌సభ మొదటి దళిత స్పీకర్‌గా గంటి మోహన చంద్ర బాలయోగిని, భారత దేశ రాష్ట్రపతిగా దళితుడైన కేఆర్ నారాయణ్‌ను నియమించడంలో కీలక పాత్ర వహించారు.

### జగన్ పాలనలో జరిగిన కొన్ని దారుణాలు

1. కంచికచర్లలో శ్యామ్‌కుమార్ అనే దళిత యువకునిపై దాడిచేసి నోట్లో మూత్రం పోశారు.
2. యర్రగొండపాలెంలో మోజెస్ అనే మాదిగ యువకుదు పోలీసుల దాడికి గురై స్టేషన్‌లోనే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.
3. హోంమంత్రి సొంత నియోజకవర్గం కొవ్వూరులో మహేంద్ర ఆత్మహత్య చేసుకునేలా బాధించారు.
4. నంద్యాలలో దళిత న్యాయవాది మందా విజయ్‌కుమార్‌పై దాడి
5. తాడేపల్లిలో జగన్‌రెడ్డి ప్యాలెస్ సమీపంలో దళిత మహిళపై వెంకటరెడ్డి అత్యాచారం
6. అక్రమ ఇసుక రవాణాను ప్రశ్నించిన వరప్రసాద్‌కు పోలీసు స్టేషన్‌లోనే గుండు గీయించారు.
7. జగన్‌రెడ్డి స్వంత నియోజకవర్గం పులివెందులలో దళిత మహిళ నాగమ్మపై 2020 డిసెంబర్‌లో అత్యాచారం, ఇంతవరకు నిందితుడి అరెస్ట్ చేయలేదు.
8. పులివెందుల నియోజకవర్గంలో జంజాల కృష్ణయ్యను ఉత్తమారెడ్డి దారుణ హత్య
9. ప్రకాశం జిల్లా రావివారిపాలెంలో హనుమాయమ్మను వైసీపీ నాయకుడు ట్రాక్టర్‌తో తొక్కించి చంపటం.
10. కడప పశుసంవర్ధక శాఖలో వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ అచ్చెన్నను కులం పేరుతో వేధించి హతమార్చారు.
11. వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు తన డ్రైవరైన సుబ్రమణ్యంను దారుణంగా హతమార్చి శవాన్ని డోర్ డెలివరీ చేయడం
12. కరోనా కాలంలో మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను నడిరోడ్డుపై రెక్కలు విరిచి కట్టి అవమానించి, మానసికంగా వేధించి చంపారు.
13. అధిక మద్యం ధరలను ప్రశ్నించిన చిత్తూరు జిల్లా దళిత యువకుడు ఓం ప్రతాప్ అనుమానస్పద మృతి
14. మాస్క్ పెట్టుకోలేదని చీరాలలో కిరణ్‌ను పోలీసులే కొట్టి చంపారు.
15. న్యాయమూర్తి రామకృష్ణ, అతని సోదరుడు రామచంద్రపై దాడి

దళితుల పట్ల ఈ రీతిన ద్వేషాన్ని నింపుకున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఆయన పాపాలను కప్పిపుచ్చుకోవడానికి విజయవాడలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి సామాజిక న్యాయం చేస్తున్నానని అసత్యాలు పలకడాన్ని చైతన్యవంతులైన దళితులు గుర్తించి...జగన్‌రెడ్డీ ఇక నీ ఆటలు సాగవు బై బై..అని చెప్పడానికి నిర్ణయించుకోవడంతో దళిత నియోజకవర్గాల్లో జగన్ కపట నాటకాలకు తెర పడటం తథ్యమని పయనీర్ సర్వే స్పష్టం చేసింది.

సామాన్య మానవుడు విజ్ఞత, వివేకాలతో గత కాలం నాటి తమ అనుభవాలను.. వర్తమానంలోని అగచాట్లను బేరీజు వేసుకొని ఎన్నికల వంటి కీలక సందర్భాల్లో ప్రవరిస్తాడు. అందువల్లనే దళితులంతా చంద్రబాబు వైపు మొగ్గుతున్నారని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం.



టెక్కలి నియోజకవర్గం శ్రీకాకుళం జిల్లా నందిగాం మండలం దిమిలాడ గ్రామంలో ఇటీవల విశాఖపట్నంలో హత్యకు గురై మరణించిన తహసీల్దారు సనపల రమణయ్య కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు, టెక్కలి శాసనసభ్యుడు కింజరాపు అచ్చెన్నాయుడు. టెక్కలి నియోజకవర్గం తెదేపా ముఖ్యనాయకులు, యువనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# కేరాఫ్.. వ'సూళ్లూ'రుపేట !



- అక్రమార్జనుడు జగన్‌కు అసలైన నకలు.. కిలివేటి
- ఇతని కన్నుపడితే.. భూ రికార్డులు మారతాయ్
- రికార్డులు మారిన ప్రభుత్వ, ప్రభుత్వేతర భూములు
- వీటిపైనే.. సంపాదించింది రూ.200 కోట్లు
- ఐదేళ్ల దోపిడీ మొత్తం రూ.600 కోట్లు పైనే..
- కొండలకు గుండుకొట్టడం కిలివేటి స్పెషాలిటీ
- నేరుగా చెరువులనే అమ్మకానికి పెట్టిన ఘనుడు
- బెట్టింగులు, గంజాయి మాఫియాకు అండ, అడ్డా
- రేషన్ బియ్యం తమిళనాడుకు తరలింపు
- మత్స్యకారులు 'కుక్క'లంటూ దూషించిన అహంభావి

## యథా అసుర.. తథా అనుచర..

-ఇది వైసీపీ రాజకీయాలమీద పుట్టుకొచ్చిన తెలుగు నానుడి. నాయకుడు దుర్మార్గుడైనపుడు -అనుచరులూ అదే బాటననుసరిస్తారని చెప్పడమే. 'ఒక్క ఛాన్స్' జగన్ రాష్ట్రాన్ని దోచేస్తే.. ఎమ్మెల్యేలు నియోజకవర్గాలను మడత పెట్టేశారన్నది జగమెరిగిన సత్యం. అలాంటి ఎమ్మెల్యేల్లో -కిలివేటి సంజీవయ్య కాస్త ప్రత్యేకం. ఈయన నియోజకవర్గం -సూళ్లూరుపేట. ముద్దుపెంగా చెప్పుకునేది -వసూళ్లూరుపేట. శ్రీ హరికోట స్పేస్ సెంటర్, పులికాట్ సరస్సు, శ్రీ సిటీ ఇండస్ట్రియల్ సెజ్, ఏపీఐఐసీ సెజ్‌లాంటివి ఉన్న సుప్రసిద్ధ ప్రాంతం కనుక -దందాస్థాయి, దోపిడీ కిమత్తు కూడా కాస్త ఎక్కువే. సాంకేతిక విద్యనభ్యసించి రాజకీయాల్లోకి వచ్చిన సంజీవయ్య -ఆ తెలివితేటలతోనే చేతికి మట్టంటకుండా దందాలను చక్కబెడుతున్నాడు. ఐదేళ్లలో ఎమ్మెల్యే అక్రమార్జన -రూ.600 కోట్లుగా అంచనా.

వైసీపీ పుణ్యమా అంటూ-డ్రగ్స్ కల్చర్ మారుమూల గ్రామలకూ ఎగబాకింది. డ్రగ్స్ దందాలో ఆదాయం ఎక్కువ కనుక -ఎమ్మెల్యే సంజీవయ్య బినామీ బృందం ప్రధానంగా దీనిపైనే దృష్టి పెట్టింది. సూళ్లూరు పేట నియోజకవర్గంలో ఏ మూలకెళ్లినా.. గంజాయి గుబాళింపులే. యువతను మత్తులో ముంచి తేలుస్తున్నాడు సంజీవయ్య. "నేనే ఎమ్మెల్యే- అంతా నా ఇష్టం" అన్న నియంత ధోరణి సంజీవయ్యది. అతని కన్నుపడితే -భూముల రికార్డులే మారిపోతాయి. ప్రభుత్వ భూములపై ఎమ్మెల్యే బినామీలు - గద్దల్లా వాలిపోతారు. కబ్జా చేసి క్యాష్ చేసుకుంటారు. మాజీ మంత్రి, విద్యావంతుడు స్వర్గీయ పసల పెంచలయ్య అల్లుడని, నియోజకవర్గానికి మంచి చేస్తాడని ఆశపడిన ఓటర్లు రెండుసార్లు అతనికి అవకాశమిచ్చారు. నియోజకవర్గ ఓటర్ల ఆశలను తలకిందులు చేస్తూ -సూళ్లూరుపేటను వసూళ్లూరుపేట చేసేశాడు సంజీవయ్య. అతని అకృత్యాలను ప్రశ్నించిన వారిని పోలీసులతో హింసకు గురిచేయడం అతని నైజం. పార్టీ పెద్దల అండదండలు ఉండటంతో కిలివేటి ఆగడాలకు అడ్డూఅదుపూ లేదు. అక్రమంగా ఇసుక, రేషన్ బియ్యంను పక్క రాష్ట్రాలకు తరలించి కోట్లు కొల్లగొడుతున్న కిలివేటి సంజీవయ్య గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే.

చర్చి, ప్రభుత్వ, ప్రభుత్వేతర భూములను మింగేస్తున్న మారీచుడు. నేను దొర్లిందల్లా నాదే అన్నట్లు ఎమ్మెల్యే కిలివేటి వైఖరి ఉంది. వందల కోట్లు విలువైన ప్రభుత్వ భూములను బకాసురుడిలా మింగి సొమ్ము చేసుకుంటున్నాడు. నియోజకవర్గ పరిధిలోని తడ మండలంలో ఆర్ అండ్ బీ అతిథిగృహం దగ్గర ఉన్న రూ.25 కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని ప్రభుత్వేతర స్థలంగా రికార్డులు పుట్టించి అమ్మి సొమ్ము చేసుకున్నాడు. సూళ్లూరు పేటలోని లూథరన్ చర్చికి సంబంధించిన రూ.60 కోట్ల స్థలాలను బిషప్‌తో బాగోతం నడిపి మింగేశాడు.




### కంపెనీలు కప్పం కట్టాల్సిందే..

అపాచీ ఫుట్ వేర్ కంపెనీనుంచి ఎమ్మెల్యేకు నెలసరి మామూలివ్వాల్సిందే. కరోనా సమయంలో బస్సులో ఉద్యోగులను కంపెనీ వద్దకు రవాణా చేసేందుకు రూ.30 లక్షలు కప్పం నిర్ణయించి కట్టించుకున్నాడు. వీకేసీ కంపెనీలో మహిళా ఉద్యోగులు సమ్మె చేస్తుంటే, సమస్యను పరిష్కరిస్తానని చెప్పి కంపెనీ నుంచి రూ.25 లక్షలు వసూలు చేశారు. ఎమ్మెల్యే చేసిన పరిష్కారం ఏంటంటే -42 మంది మహిళా ఉద్యోగులను విధుల నుంచి బహిష్కరించడం. ఒకపక్క వర్కర్ల కడుపులు కొట్టి, మరోపక్క కంపెనీకి నైపుణ్యవంతమైన వర్కర్లను దూరం చేశాడు. తడ మండలం మాంబట్టు సెజ్‌లో ఉన్న హైసన్ లాజిస్టిక్స్ అనే రొయ్యల ఎగుమతి కంపెనీ ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా రొయ్యల శుద్ధి ప్రక్రియ, ఎగుమతులు చేస్తుంది. దానివల్ల కాదలూరు, కొందూరు, పులివేంద్ర గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కంపెనీ నుంచి ప్రతి నెల రూ.3 లక్షలు ఎమ్మెల్యే వాటా వెళ్తుందని ఆరోపణలు ఉన్నాయి. కరోనా సమయంలో పేద ప్రజలకు నిత్యావసరాలు పంచేందుకు మీరే ఆర్థిక సాయం చేయాలని అపాచీ, శ్రీసిటీ, నాయుడుపేట సెజ్‌లోని పలు కంపెనీల నుంచి కొన్ని కోట్లు వసూలు చేసి పేద ప్రజలకు నిత్యావసర సరుకులు సరఫరా చేయకుండా తన ఖాతాలో వేసుకున్న అక్రమార్కుడు కిలివేటి.

నక్కలజాతి భూమినీ మింగిన గుంటనక్క సంజీవయ్య. నాయుడుపేట పరిధిలో దశాబ్దాలుగా నివాసముంటున్న నక్కలజాతిని తరిమేసి.. రూ.25 కోట్ల విలువైన స్థలాన్ని మింగేశాడు. అడ్డుపడిన అధికారులను బెదిరించి దౌర్జన్యం చేయడం సంజీవయ్యకే చెల్లింది. నిరుపేదలైన నక్కలజాతిని రోడ్డునపడేశాడు. అంతటితో ఆగక కాదులూరు రోడ్డులో నిరుపేదలకు చెందిన 7 ఎకరాల వ్యవసాయ భూములను లాక్కొని పంటను ధ్వంసం చేసి లే-అవుట్ వేసేందుకు ప్రయత్నించాడు. లే-అవుట్‌కు తన తండ్రి పేరు పెట్టుకోవాలని చూశాడు. అయితే బాధితులు అధికారులతో యుద్ధం చేసి కోర్టుకెక్కడంతో ఎమ్మెల్యే భూ దోపిడీకి బ్రేకులుపడ్డాయి.

### చెరువును మింగి..కొండలకు గుండు కొట్టి..

కేసేనిగుంట గ్రామంలో 10 ఎకరాల పైన విస్తరించి ఉన్న చెరువు భూమిపై సంజీవయ్య కన్ను పడింది. చెరువు పక్కన భూమి వున్న బినామీ శెట్టు వేణుయాదవ్‌ను సీన్‌లోకి దింపాడు. అతనితో కలిసి చెరువును మింగేందుకు పన్నాగం పన్నాడు. బినామీ భూమి, చెరువు భూమితో కలుపుకొని లే అవుట్ వేసేందుకు యత్నించాడు. అది గ్రహించిన ప్రభుత్వ అధికారులు నోటీసు బోర్డు పెట్టగా.. బోర్డు పెట్టిన అధికారులను నీచంగా దుర్భాషలాడాడు. పెళ్లకూరు మండల పరిధిలోని శిరసంబేడులోని సిద్ధేశ్వర కొండ గ్రావెల్‌ను రూ.60 కోట్లకు ప్రైవేటు సంస్థకు అక్రమంగా అమ్మి కొండకు గుండు కొట్టించాడు.

### గంజాయి, మద్యం మత్తులో..

కిరాయి మూకల సాయంతో నియోజకవర్గంలోకి కిలివేటి గంజాయి కల్చర్‌ను తీసుకొచ్చాడు. అల్లూరు అనిల్‌కుమార్ రెడ్డి, పోలూరు రమేష్ అనే ఇద్దరు బినామీలకుతోడు మరో పులివెందులవాసితో గంజాయి దందా నడిపిస్తూ.. యువత భవితను బుగ్గిపాలు చేస్తున్నాడు. అంతేకాకుండా కర్ణాటక నుంచి అక్రమంగా కూరగాయల వాహనంలో మద్యం విక్రయించడం కిలివేటి ప్రత్యేకత. కొంతమంది అధికారుల అండదండలలో తన బినామీ బార్‌కు లాభం చేకూర్చేందుకు 5 నుంచి 10 లక్షల అమ్మకాలు జరిగే మూడు సర్కారీ మద్యం షాపులు మూయించాడు. గుట్కా దందా సైతం వీరి కనుసన్నల్లోనే నడుస్తుంది. యువతను మత్తుకు బానిసలను చేసి వారితో గ్రూప్ దందాలు చేయిస్తుంటాడు. శ్రీసిటీ పరిసర ప్రాంతాల్లో పేకాట క్లబ్బులు నిర్వహిస్తూ, సూళ్ళూరుపేట ప్రతిష్ఠను దిగజార్చుతున్నారు.

పేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ ద్వారా అందిస్తున్న బియ్యాన్ని పేద ప్రజలకు అందనివ్వకుండా అక్రమంగా అధికారుల సహకారంతో దాదాపు 200 టన్నుల రేషన్ బియ్యాన్ని ప్రతీ రోజు 6కి పైగా లారీలో తమిళనాడుకు సరఫరా చేస్తున్నాడు. అంతేగాక పట్టు బట్టి సాధించుకున్న రైల్వే గేట్, అండర్ పాస్‌ల పనులను జరుగనివ్వకుండా చుట్టుపక్కలున్న ప్రైవేట్ వ్యక్తుల నుంచి సుమారు కోట్ల రూపాయిలు దోచుకొని ప్రాజెక్టును అర్థాంతరంగా నిలిపేశాడు. మన్నారుపోలూరు మీదుగా వెళ్లే రహదారికి టెండర్ దక్కించుకొని వర్క్ ఆర్డర్ తీసుకొచ్చిన కాంట్రాక్టర్‌ను పనులు చేసుకోవాలంటే రూ.2.5 కోట్లు కప్పం కట్టాలని బెదిరించడంతో పనులు నిలిపేసి ఆ కాంట్రాక్టర్ వెళ్ళిపోయాడు. రెండేళ్ల తర్వాత కోటి రూపాయిలు తీసుకొని రోడ్ వర్క్ పనులు పూర్తి చేయటానికి అనుమతులిచ్చాడు.

రిటైర్డ్ ఎస్ఐను బెదిరించి ఇల్లు కబ్జా చేసి కోట్లు దండుకున్నాడు. మనస్తాపానికి గురైన రిటైర్డ్ ఎస్ఐ వేణుగోపాల్, అతని భార్య ఆత్మహత్య చేసుకున్నారు. ఎమ్మెల్యే ఇంట్లో పనిమనిషి ఎమ్మెల్యే ఇంట్లోనే చనిపోయిన విషయం ఇప్పటికీ మిస్టరీయే. కిలివేటి అనుచరులు, కౌన్సిలర్లు వ్యభిచార గృహాలు నడుపుతున్నా పోలీసు యంత్రాంగం మాత్రం మాకెందుకన్నట్లు వ్యవహరిస్తుంటుంది. తారకేశ్వర టెక్స్‌టైల్స్, రేవంజ వంటి కంపెనీలకు అక్రమ అనుమతులు ఇవ్వటం వల్ల కాదలూరుని వరదలో ముంచేశాడు. కౌన్సిలర్ సురేష్ హత్యను దారితప్పించి, రూ.2 కోట్ల విలువైన ఇంటిని బహుమతిగా తీసుకొని దోషులను తప్పించాడు.

ఎమ్మెల్యే అవినీతి, అక్రమాలను భరించలేని బాబురెడ్డి, సునీల్‌రెడ్డిలు సంజీవయ్య అకృత్యాలను చిత్రీకరించారు. అది తెలుసుకున్న ఎమ్మెల్యే పోలీసులను ప్రయోగించి వారిని చిత్రహింసలకు గురిచేశాడు. సమస్యలు చెప్పుకొటానికి వచ్చిన మత్స్యకారులను అధికార మదంతో "మీరు కుక్కలు" అని దూషించాడంటే ఎమ్మెల్యే సంజీవయ్య నైజాన్ని అంచనా వేసుకోవచ్చు.

### గ్రావెల్ దందా, ఇసుక మాఫియాలో దిట్ట..



మన్నారు పోలూరు జగనన్న కాలనీ వద్ద ఉన్న గ్రావెల్‌ను తవ్వేసి రేవంజ, తారకేశ్వర టెక్స్ టైల్స్, తన సొంత లే-ఔట్‌లకు తరలించి కోట్లు గడించాడు. స్వర్ణముఖి, కాళంగి నది నుంచి అక్రమంగా ఇసుకను తవ్వేసి సరఫరా చేస్తుంటాడు. ఏపీఐఐసి సెజ్, ప్రియదర్శిని కళాశాల, అక్కంపేట వరకు ఉన్న భూమిలోని మట్టి, గ్రావెల్‌ను అడ్డగోలుగా విక్రయించి రూ.50 కోట్లకు పైగా అక్రమార్జన చేశాడు. జగనన్న కాలనీల పేరుతో వేల టన్నుల ఇసుకను దోచుకుంటూ కోట్ల రూపాయిలను దాచుకున్నాడు. కిలివేటి దోచుకొని అమ్ముకున్న ఇసుకతో తన నియోజకవర్గంతో పాటు పక్క నియోజకవర్గంలోని ఇళ్లనూ పూర్తి చేయవచ్చు.

# విశాఖ విమానాశ్రయంలో లోకేష్‌కు ఘనస్వాగతం





విశాఖపట్నం: శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ఆదివారం నుండి ప్రారంభం కానున్న శంఖారావం కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం సాయంత్రం విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు అపూర్వ స్వాగతం పలికారు. తనకు స్వాగతం పలికేందుకు వచ్చిన ముఖ్యనేతలను లోకేష్ పేరుపేరునా పలకరించారు. పార్టీశ్రేణులకు అభివాదం చేసి ఎయిర్ పోర్టు నుంచి రోడ్డుమార్గాన ఇచ్ఛాపురం బయలుదేరారు.

ఇచ్ఛాపురంలో రేపటి శంఖారావం కోసం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు నేతృత్వంలో విస్తృత ఏర్పాట్లు. శంఖారావంలో పాల్గొనేందుకు ఇప్పటికే ఉత్తరాంధ్ర నలుమూలల నుంచి పార్టీ ముఖ్యనాయకులు ఇచ్ఛాపురం చేరుకున్నారు.






# రోజా ఓ కరెప్షన్ క్వీన్

- వెంటిలేటర్‌పై ఆమె రాజకీయ కెరీర్
- వైసీపీ నుండి గెంటేయడం ఖాయం
- చంద్రబాబును విమర్శించే స్థాయి లేదు
- టీడీపీ మహిళా నాయకురాలు సందిరెడ్డి గాయత్రి



అమరావతి, చైతన్యరథం: రాజకీయంగా రోజాకే దిక్కులేని స్థితిలో ఉందని, అలాంటి ఆవిడ విజనరీ అయిన చంద్రబాబుపై విమర్శలు చేయడం సిగ్గుచేటని టీడీపీ మహిళా నాయకురాలు సందిరెడ్డి గాయత్రి అన్నారు. జగన్‌రెడ్డి ఇప్పటి వరకు ఏడు జాబితాలు ప్రకటించినా ఇంతవరకు రోజా పేరును ఖరారు చేయలేదని, ఆమె రాజకీయ కెరీర్ వెంటిలేటర్‌పైన ఉందని, ఆ విషయాన్ని గమనించి మసులుకుంటే ఆమెకే మంచిదని అన్నారు. అన్ని సర్వేల్లో రోజాకు నగరి ప్రజలు సున్నా మార్కులు ఇచ్చారని, టోలు గేట్లు పెట్టి, భూములు కాజేసి, మట్టిని దోచుకొని నగిరి ప్రజలను రోజా పీడించుకు తిందని, ఆమెను అక్కడి ప్రజలు కరెప్షన్ క్వీన్ అంటున్నారని అన్నారు. చంద్రబాబుపైన విమర్శలు చేసే ముందు తనపైన వచ్చిన అవినీతి ఆరోపణలు గురించి రోజా ముందుగా సమాధానం చెప్పాలని, తన పార్టీకి చెందిన కౌన్సిలరే మొహం మీద ఊసినట్లు 40 లక్షల లంచం ఇచ్చానని చెప్పిందని, ఇంతవరకు దానిపై రోజా ఎందుకు స్పందించలేదని, తన పార్టీ నేతలెవ్వరూ రోజాకు మద్దతుగా ఒక్క మాట కూడా ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. చంద్రబాబుపై నిత్యం అసత్య ఆరోపణలు చేస్తున్న రోజాపై సొంత పార్టీ నుండే అవినీతి ఆరోపణలు వస్తే సాక్షి మీడియా గానీ, పేటీఎం బ్యాచ్ గానీ ఎందుకు ఆమెకు మద్దతుగా నిలవలేదని గాయత్రి ప్రశ్నించారు. వైసీపీలోనూ రోజా పని అయిపోయిందని, ఆమె తన స్థానాన్ని కాపాడుకోలేని స్థితిలో ఉందని, కొద్ది రోజుల్లో వైసీపీ నుండి ఆమెను తరిమేయడం ఖాయమని అన్నారు. జగన్‌రెడ్డి అందర్నీ వాడుకొని అవసరం తీరాక విసిరి కొడతాడని, తన సొంత చెల్లెళ్లకే న్యాయం చేయని జగన్ రెడ్డి రోజాకు న్యాయం చేస్తాడనుకోవడం కలలో మాట అని, ఆ విషయన్ని గుర్తించక రోజా పిచ్చికుక్కలా ప్రతిపక్ష నేత చంద్రబాబుపై ఆరోపణలు చేస్తోందని అన్నారు. జగన్‌రెడ్డి గెలుస్తాడు అని రోజా చెప్తుందని, ఏం చేశాడని జగన్‌రెడ్డి ఎన్నికల్లో గెలుస్తాడని ఆమె ప్రశ్నించారు. చంద్రబాబు ప్రతి ఎకారాకు నీరివ్వాలని ఒక తపస్విలా పని చేశారని, అదే జగన్‌రెడ్డి ఎకరం కనబడితే చాలు కబ్జా చేసుకుంటూ పోయాడని చెప్పారు. ఏం చేసినా జగన్‌రెడ్డి గెలిచే పరిస్థితి లేదని, వైసీపీ టిక్కెట్ ఇచ్చినా కూడా చాలా మంది నేతలు జగన్‌రెడ్డి మొహన కొట్టి వెళ్లిపోతున్నారని అన్నారు. రోజా మంత్రిగా ఉన్నన్ని రోజులు ప్రతిపక్షాన్ని తిట్టడానికే తన అధికారాన్ని ఉపయోగించుకోందని, రాజకీయ జీవితం చరమాంకంలోనైనా వాస్తవాల్ని గ్రహించి నోటికి తాళం వేసుకుంటే ఆమెకే మంచిదని సందిరెడ్డి గాయత్రి హితవు చెప్పారు.

# రాష్ట్ర విస్తృత ప్రయోజనాల కోసమే పొత్తులు

### పార్టీ విధానాలకు భిన్నంగా వ్యాఖ్యానాలు వద్దు

### - పార్టీ నేతలకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచన



విజయవాడ: జన హితానికీ, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికే జనసేన పార్టీ ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. విస్తృతమైన రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పొత్తుల దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రస్తుతం పొత్తులకు సంబంధించి చర్చలు కొనసాగుతున్న ఈ దశలో- పార్టీ నాయకులు భావోద్వేగాలతో ఎలాంటి వ్యాఖ్యానాలు చేయవద్దని ఒక ప్రకటనలో హితవు పలికారు. పార్టీ విధానాలకు భిన్నమైన అభిప్రాయాలూ ప్రచారం చేయవద్దు. ఇటువంటి ప్రకటనల వల్ల రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించిన వారవుతారు. ఇందుకు సంబంధించిన అభిప్రాయాలూ, సందేహాలు ఏమైనా ఉంటే నా రాజకీయ కార్యదర్శి పి.హరిప్రసాద్ దృష్టికి తీసుకురావచ్చు. తద్వారా మీ ఆలోచనలు, భావోద్వేగాలు పార్టీకి చేరుతాయి. పొత్తులపై పార్టీ విధానాలకు భిన్నంగా ప్రకటనలు చేసే నాయకుల నుంచి వివరణ తీసుకోవలసిందిగా ఇప్పటికే కేంద్ర కార్యాలయానికి స్పష్టత ఇచ్చాను. పొత్తుకు విఘాతం కలిగించాలని ఎవరు ప్రయత్నించినా వారిని ప్రజలు గమనించకమానరు. ప్రజలు స్థిరత్వాన్ని కాంక్షిస్తున్నారు. ఈ సమయంలో పార్టీ శ్రేణులంతా అప్రమత్తంగా ఉండడం అవశ్యం అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# నిరుద్యోగ యువతకు జగన్ తీరని ద్రోహం

- ఉద్యోగాలపై ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు
- తరువాత మాటతప్పి మోసాలు
- 2.3 లక్షల ఉద్యోగాల భర్తీ, ఏటా జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ ఏమయ్యాయి
- సీఎం జగన్‌రెడ్డికి ఎమ్మెల్సీలు చింజీవిరావు, కంచర్ల శ్రీకాంత్, రామ్‌గోపాల్‌రెడ్డి లేఖ







అమరావతి: ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు అనేక హామీలిచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత మాట తప్పి యువతను దారుణంగా మోసం చేశారంటూ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిపై టీడీపీ ఎమ్మెల్సీలు విమర్శలు గుప్పించారు. యువతకు జగన్‌రెడ్డి ఇచ్చిన హామీలు, వాటి అమల్లో ఆయన చేసిన మోసాన్ని గుర్తు చేస్తూ ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవిరావు, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి శనివారం బహిరంగ లేఖ రాశారు. 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ అని గత ఎన్నికల ముందు జగన్ ఇచ్చిన హామీలను ప్రస్తావించారు. వాటిని అమలు చేయకుండా నిరుద్యోగులను మోసం చేశారని విమర్శించారు.

ఐదేళ్ల మీ పాలనను వెనక్కి తిరిగి చూసుకుంటే యువతకు మీరు చేసిన మోసం, ద్రోహం, అన్యాయం మాత్రమే కన్పిస్తున్నాయి. నాడు ప్రతిపక్ష నేతగా మీరు మాట తప్పం, మడమ తిప్పం అనే నినాదంతో నిరుద్యోగులకు అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కి నిరుద్యోగులను నయవంచన చేశారు. వైసీపీ అధికారంలోకి రాగానే ఏపీపీఎస్సీ ద్వారా 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ అని మీరు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ నెరవేర్చలేదు.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 23 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. వైస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదు. ఎన్నికలకు 60 రోజుల ముందు కేవలం 6100 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వటం నిరుద్యోగుల్ని దగా చేయటమే. 2023, సెప్టెంబర్ లో శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకి సమాధానంగా రాష్ట్రంలో 18,520 టీచర్ ఉద్యోగాలు ఖాళీలున్నాయని లిఖితపూర్వకంగా ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. కానీ నేడు కేవలం 6100 ఖాళీలకు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారు. మీకు నిరుద్యోగుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా...వెంటనే 18,520 ఖాళీల భర్తీకి మెగా నోటిఫికేషన్ విడుదల చేయాలి.

రాష్ట్ర పురోగతికి కీలక పాత్ర పోషించే పవర్ సెక్టార్‌లో కూడా ఉద్యోగాల భర్తీ జరగటంలేదు. ప్రభుత్వ రంగ సంస్థలు ఏపీ జెన్కో, ఏపీ ట్రాన్స్ కో, డిస్కంల్లో 12,000 పోస్టులు ఖాళీగా ఉన్నా, వాటిని ఇంతవరకు భర్తీ చేయకపోవటం వల్ల నైపుణ్యం ఉన్న ఇంజనీరింగ్ పట్టభద్రులు తీవ్రంగా నష్టపోతున్నారు. మన రాష్ట్ర అభివృద్ధికి వెన్నుదన్నుగా నిలవాల్సిన ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు మీ ప్రభుత్వ అలసత్వం కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

గత 5 ఏళ్ల నుంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక రాష్ట్రంలోని నిరుద్యోగ యువత పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు. మరికొంత మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దీర్ఘకాలంగా నోటిఫికేషన్ లేకపోవడంతో వయోపరిమితి మించిపోయి అర్హత కోల్పోతున్నారు. కాబట్టి గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగార్థులకు వయోపరిమితిని 42 ఏళ్ల నుంచి 47 ఏళ్లకు పెంచాలి. ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 2 ఉద్యోగ నోటిఫికేషన్ ప్రిపరేషన్ కి కేవలం 79 రోజుల సమయమే ఉండటంతో ఉద్యోగార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. చిరుద్యోగులు, టీచరు, సచివాలయ ఉద్యోగులు కూడా తీవ్ర పనిఒత్తిడి కారణంగా పరీక్షలకు సన్నద్ధం కాలేకపోతున్నారు. ప్రిపరేషన్‌కి తగినంత సమయం ఇవ్వాలి. నిరుద్యోగుల పట్ల జగన్‌కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా..ఈ డిమాండ్లు వెంటనే నెరవేర్చాలని లేఖలో ఎమ్మెల్సీలు కోరారు.

# జగన్ పాలనలో వ్యాపార రంగం నిర్వీర్యం

- వ్యాపారులను నిలువు దోపిడీ చేస్తున్నారు
- కక్షగట్టి వేధింపులు, దాడులు
- ఎవరి హయాంలో వ్యాపారులకు మేలు జరిగిందో బహిరంగ చర్చకు సిద్ధమా?
- సీఎం సతీమణి భారతికి రూ. 65 లక్షల బంగారపు వస్తువు వెల్లంపల్లి ఎందుకిచ్చారు?
- టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డూండీ రాకేష్ ధ్వజం



అమరావతి: జగన్ పాలనలో వ్యాపారరంగం తీవ్రంగా దెబ్బతిన్నదని టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డూండి రాకేష్ అన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో వ్యాపారులకు కష్టాలే తప్పించి, ఎలాంటి ప్రయోజనమూ జరగలేదన్నారు. సీఎం జగన్ నిర్ణయాల వల్ల అన్ని రకాల వ్యాపారుల తీవ్రంగా నష్టపోయారని ధ్వజమెత్తారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాకేష్ మాట్లాడుతూ...ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వ్యాపారులకు ఒరిగిందేమీ లేదన్నారు. వ్యాపారులను నిలువు దోపిడీ చేస్తున్నారు. వ్యాపారస్తులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం వారిపై కక్షగట్టి వేధించటం దుర్మార్గం. నిమ్మకాయను పిండినట్టు వ్యాపారుల దగ్గర పన్నులు వసూలు చేస్తున్నారు. వ్యాపారులకు ఇవ్వాల్సిన రాయితీలు తగ్గించారు. వ్యాపారులు రాష్ట్రంలో ఉండాల్సిన అవసరం లేదా? జగన్ రెడ్డి మాదిరి వ్యాపారులు అక్రమంగా వేల కోట్లు దోచుకోలేదు, కష్టపడి సంపాదించుకుంటున్నారు. జగన్ రెడ్డి నిర్ణయాల వల్ల తోపుడు బండి వ్యాపారుల దగ్గర నుంచి పెద్ద వ్యాపారులు, పారిశ్రామిక వేత్తల వరకు కలిపి రూ. 10 లక్షల కోట్ల మేర నష్టపోయారు. వ్యాపారులకు ఎవరి హయాంలో మేలు జరిందో బహిరంగ చర్చకు వైసీపీ సిద్ధమా? చంద్రబాబు నాయుడు హయాంలో వ్యాపారులకు జరిగిన మేలుపై ఆధారాలతో చర్చించడానికి తాను సిద్ధమని రాకేష్ స్పష్టం చేశారు.

## మూతపడ్డ వ్యాపారులు

గ్రానైట్ వ్యాపారులపై ఇష్టానుసారం దాడులు చేస్తున్నారు. గ్రానైట్ పరిశ్రమ మీద ఎన్ని వేల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయో సీఎం జగన్ కి తెలుసా? బాపట్ల జిల్లా పర్చూరులో టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అనుచరుల గ్రానైట్ ఫ్యాక్టరీల్లో సోదాలకు అధికారులు కారంపొడి ప్యాకెట్లతో వెళ్లడం ఏంటి? జగన్ రెడ్డి పాలనలో సోదాలకు వెళ్లే అధికారుల వాహనాలకు నంబర్ ప్లేట్లు ఉండవు, పోలీసులకు నేమ్‌బ్యాడ్జ్ లు ఉండవు. జగన్ రెడ్డి పాలన దెబ్బకు అన్ని వ్యాపారాలు మూతపడ్డాయి. స్పిన్నింగ్ మిల్లులు మూసివేశారు. టీడీపీ హయాంలో సంవత్సరానికి రూ. 10 లక్షలు వచ్చిన కరెంట్ బిల్లు నేడు రూ. 16 లక్షలు వస్తోంది. కోల్డ్ స్టోరేజ్ లు మూసేశారు. బట్టల వ్యాపారులకు ఉన్న 5 శాతం జీఎస్టీని 12 శాతానికి పెంచాలన్న నిర్ణయంపై మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు ఎందుకు మాట్లాడలేదు? వ్యాపారులకు ప్రయోజనం కోసం ప్రభుత్వం ఇచ్చిన రాయితీలు ఏమిటి? రెండు కేజీల బెల్లం అమ్మినందుకు వ్యాపారులపై అక్రమ కేసులు పెట్టారు. జగన్ రెడ్డి అన్ని రకాల వ్యాపారుల గొంతు కోశారు. చెత్తపన్ను, ప్రాపర్టీ ట్యాక్స్ ఇలా అన్ని పెంచారని రాకేష్ విమర్శించారు.

## చందాలు వసూలు చేసి తాడేపల్లి ప్యాలెస్‌కి

విజయవాడలో చందాల శ్రీను (వెల్లంపల్లి శ్రీను ) వ్యాపారుల దగ్గర చందాలు వసూలు చేసి తాడేపల్లి ప్యాలెస్‌కి పంపిస్తున్నారు. సీఎం సతీమణి భారతి రెడ్డికి రూ. 65 లక్షల విలువైన బంగారపు వస్తువు చందాల శ్రీను ఇవ్వటం వాస్తవం కాదా? వెల్లంపల్లి శ్రీను నియోజకవర్గం ఎందుకు మారాల్సి వచ్చిందో సమాధానం చెప్పాలి. వెల్లంపల్లి శ్రీను దేవాదాయ శాఖమంత్రిగా ఉన్నప్పుడే హిందూ దేవాలయాలపై దాడులు జరిగాయి. పూజారులను హింసించారు. వెల్లంపల్లి నోరు అదుపులో పెట్టుకోవాలి.

వ్యాపారులకు మేలు జరిగింది టీడీపీ హయాంలోనే ఎన్నికల మ్యానిఫెస్టోలోనూ వ్యాపారులకు మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకుంటాం. వ్యాపారులను వేధిస్తున్న జగన్ రెడ్డి బుద్ధి చెప్పేందుకు వ్యాపారులంతా సిద్ధంగా ఉన్నారని డూండి రాకేష్ స్పష్టం చేశారు.

# నారాయణ ఇంట్లో సోదాలు దుర్మార్గం

**- టీడీపీ రాష్ట్ర అధికార పాతర్ల రమేష్ విమర్శ**



విజయవాడ: రాష్ట్రంలో వైసీపీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని, ఇందుకు తగిన మూల్యం చెల్లించక తప్పదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. విజయవాడలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మాజీ మంత్రి నారాయణపై జగన్‌కు ఇంకా పగ తీరినట్టు లేదన్నారు. నెల్లూరులోని నారాయణ ఇంట్లో సోదాలు చేయడం దుర్మార్గమని, కోర్టు ఉత్తర్వులు లేకుండానే నారాయణ ఇంట్లో సోదాలు చేయడమేంటని ఆయన విమర్శించారు, వైసీపీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. రాబోయేది టీడీపీ-జనసేన ప్రభుత్వమనేది స్పష్టమవుతోందన్నారు. వైసీపీ నేతల మాటలు విని చట్టవిరుద్ధంగా వ్యవహరించే అధికారులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. జగన్ ఐదేళ్ల పాలనల్లో ప్రభుత్వం ఒక్క టీచర్ పోస్టును కూడా భర్తీ చేయలేదని విమర్శించారు. చంద్రబాబును విమర్శించే స్థాయి మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్‌కు లేదన్నారు. చంద్రబాబును అనవసరంగా విమర్శిస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. రాష్ట్రంలో సైకో జగన్ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందిస్తామన్నారు, రానున్న ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు కూడా దక్కవన్నారు. వైసీపీ కార్యకర్తలను వాలంటీర్లుగా నియమించి వ్యవస్థలను జగన్ సర్వనాశనం చేశాడని రమేష్ విమర్శించారు.

# లోకేష్ యాత్రతో వైసీపీలో వణుకు



- మొన్న యువగళంతో చరిత్ర సృష్టించారు
- ఇప్పుడు శంఖారావంతో.. వైసీపీ గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నారు
- మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు

**రాప్తాడు (చైతన్యరథం):** నారా లోకేష్ ఏ యాత్ర చేపట్టినా వైసీపీలో వణుకు కనిపిస్తుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికల శంఖారావం పేరుతో లోకేష్ మరో యాత్రకు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఆమె వెంకటాపురంలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల్లో ఒక ధైర్యం నింపారన్నారు. వైసీపీ ఎన్నో అడ్డంకులు సృష్టించినా ఏమాత్రం వెనక్కు తగ్గకుండా సుదీర్ఘ పాదయాత్ర చేశారన్నారు. ఇప్పుడు కాస్త విరామం తర్వాత లోకేష్ శంఖారావం పేరుతో పర్యటించి జగన్ రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేయనున్నారన్నారు. ఇందులో భాగంగా రానున్న 40-50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటిస్తారని చెప్పారు. ఒక్కరోజులో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావం ఉంటుందన్నారు. శంఖారావం ద్వారా బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తారన్నారు. వైఎస్సార్‌సీపీ నేతల అవినీతి, అన్యాయానికి వ్యతిరేకంగా 220 రోజుల పాటు 3132 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేస్తే ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. ఇప్పుడు శంఖారావంకి కూడా అదే స్థాయిలో స్పందన ఉంటుందన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో బాధితులుగా లేని వర్గం అంటూ రాష్ట్రంలో లేదన్నారు. ఎప్పుడెప్పుడు ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదామా అన్న ఉద్దేశ్యంతో ప్రజలు ఉన్నారన్నారు. ప్రస్తుతం ప్రజలంతా టీడీపీ పాలన కోసం ఎదురు చూస్తున్నారని., మరీ ముఖ్యంగా లోకేష్ నాయకత్వంపై ఎంతో నమ్మకంగా ఉన్నారన్నారు. ఇప్పటికే ఓటమి భయంతో ఉన్న వైసీపీ నేతలకు ఇప్పుడు శంఖారావం యాత్ర ప్రటించినప్పటి నుంచి నిద్ర పట్టడం లేదని పరిటాల సునీత విమర్శించారు. ఈ సమావేశంలో హిందూపురం పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు రంగయ్య, చెన్నేకొత్తపల్లి తెదేపా మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, కిష్టప్ప, సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ఆంధ్రప్రదేశ్ పునఃనిర్మాణం జరగాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి



- పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జి కేఈ శ్యామ్ కుమార్

**పత్తికొండ (చైతన్యరథం):** ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం జరగాలంటే తెలుగు దేశ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకొని ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుని చేసుకోవాలని పత్తికొండ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కేఈ శ్యామ్ కుమార్ పిలుపునిచ్చారు. నియోజకవర్గం తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి చిన్న జొన్నగిరి గ్రామంలో 2వ రోజు తెలుగుదేశం పార్టీ ప్రకటించిన భవిష్యత్ గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భాగంగా కేఈ శ్యామ్ కుమార్ ప్రతి ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని రంగాలను దివాలా తీసిన జగన్ ప్రభుత్వాన్ని సాగనంపి అభివృద్ధికి బాధ్యుడైన నారా చంద్రబాబు నాయుడుని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవలసిన అవసరం రాష్ట్ర ప్రజలందరి పైన ఉంది. ముఖ్యంగా విద్యా, వైద్య, ఆరోగ్య రంగాలు, శాంతి భద్రతలు కాపాడాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలి అని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో పయనిస్తుందని, అందుకు అనుగుణంగానే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మహిళల అభ్యున్నతి కోసమే ఎన్నికల మేనిఫెస్టోలో మహాశక్తి పేరిట సూపర్ సిక్స్ పథకాలను తీసుకువచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు జొన్నగిరి గ్రామస్థులు పాల్గొన్నారు.

# వైసీపీపాలనలో దగా పడిన జనం కోసం లోకేష్ పూరిస్తున్న శంఖారావం

- నియోజకవర్గం తెదేపా బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి

**మంత్రాలయం (చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వం పరిపాలనలో పూర్తిగా విఫలం కావడంతో రాష్ట్ర ప్రజలను, యువతను, ఉద్యోగస్తులను, నిరుద్యోగులను, మహిళలను దగా చేసి జగన్ అందరినీ మోసం చేయడంతో అందరికీ అండగా ఉండాలని పాదయాత్ర చేసి అనేక సమస్యలు తెలుసుకొని ఇప్పుడు ప్రజలకు అండగా ఉండాలని శంఖారావం కార్యక్రమంతో ప్రజలకు కార్యకర్తలకు అండగా ఉండే నాయకుడు మా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు అని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. వారు పత్రిక, మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గతంలో పాదయాత్ర చేసినప్పుడు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై అన్ని రకాల వస్తువులపై ధరలు పెంచడం, పెట్రోల్ ,డీజిల్ ,గ్యాస్ ,కరెంటు, బస్సు చార్జీలు మొదలగు అనేక రేట్లు పెంచి అన్ని వర్గాల ప్రజలను ఆర్థికంగా ఇబ్బంది చేసి తుగ్లక్ పరిపాలన నడుపుతున్న జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపాలని రానున్న రోజుల్లో ప్రజలకు మంచి పరిపాలన అందించాలని ఉద్దేశంతోనే తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉద్దేశంతోనే నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా శంఖారావం కార్యక్రమంతో రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నారని పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు.



రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని రాష్ట్ర ప్రజలకు, రైతులకు, మహిళలకు, యువతకు మంచి భరోసా ఇచ్చి ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీలకు అండగా ఉండదానికి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు భరోసా ఇవ్వడానికి భవిష్యత్తు గ్యారెంటీ పథకాలతో రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేస్తామని నేను కచ్చితంగా అసెంబ్లీకి పోతానని పాలకుర్తి తిక్క రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు భరత్వాజ్ శెట్టి, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి నాడిగేని అయ్యన్న, మైనార్టీ జిల్లా కార్యదర్శి ఖలదర్, గవిగట్టు ఈరయ్య, గుండాల ఈరయ్య, వట్టెప్ప నరసింహులు, బెళగల్ గుండేష్, హనుమంతు ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షులు సల్మాన్ రాజు,పెద్ద భూంపల్లి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలు చించినవారు ఎవరైనా తగిన మూల్యం చెల్లించక తప్పదు

- డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మన్నే సుబ్బారెడ్డి



**డోన్ (చైతన్యరథం):** పట్టణంలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ తెలుగుదేశంపార్టీ ఫ్లెక్సీలను చించడంతో, చించ్చిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి టీడీపీ నాయకులుతో డోన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు సి.ఐకి పిర్యాదు చేశారు.

విలేకర్లతో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ... డోన్ పట్టణంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ తెలుగుదేశంపార్టీ ఫ్లెక్సీలు చించడం, కొయ్యడం చేసిన వారిని పట్టుకొని వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో సి.ఐ.గారికి పిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. గతంలో 23.01.2024 తేదిన ఫెక్సీ చింపినపుడు పిర్యాదు చేయడం జరిగిందని, ఇది రెండవసారి పిర్యాదు చేయడం అని అన్నారు. ఫ్లెక్సీలు చించ్చినంత మాత్రాన ప్రజల గుండెలో ఉన్న నన్ను చేరపలేరని, ఇలాంటి తప్పుడు పనులకు పాల్పడిన వారు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

## గుండుమల ఆధ్వర్యంలో వైసీపీ నుండి టీడీపీలోకి 100 కుటుంబాలు



**మడకశిర (చైతన్యరథం):** వైయస్సార్ పార్టీకి 100 కుటుంబాలు రాజీనామా చేసి అనంతరం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. సైకిల్ ఎక్కేందుకు మడకశిర వైసిపి శ్రేణులు క్యూ కట్టారని నియోజకవర్గ ఇంచార్జి గుండుమల తిప్పేస్వామి అన్నారు. ఆయన మాట్లాడుతూ.. నాలుగున్నర సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి ఏమి చేయ లేదంటూ విమర్శలు గుప్పించారు. ఎన్నికల ముందు వైసిపికి భారీ షాక్ తగిలిందని ఆయన అన్నారు. మడకశిర నియోజకవర్గ ఇన్చార్జి గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో వందలాదిమంది వైసీపీ నాయకులు టిడిపిలో చేరారని వారిని పార్టీ కండువాతో సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మడకశిర తెలుగుదేశం పార్టీ కార్యాలయం బాలాజీ నగర్ లో మడకశిర మండలం మండలం ఆమిదాల గొంది పంచాయతీ, హారే సముద్రం పంచాయితీ మరియు మడకశిర పట్టణానికి చెందిన వైఎస్ఆర్ పార్టీ నాయకులు రామకృష్ణ, శివకుమార్, తిమ్మరాజు, సంతోష్, రాజశేఖర్, నరసింహ, మధు, సంపత్, శ్రీరామప్ప, మారుతి, వినోద్, అశోక్, చౌడప్ప ,అమర్నాథ్, చంద్రశేఖర్, సురేష్, కాల్ రామ్, లోకేష్, సుధాకర్ రెడ్డి, మధు కృష్ణ, నటరాజ్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి దౌర్జన్యాలను తెలియజేస్తూ ప్రజలకు భరోసా కల్పించేలా శంఖారావం

- నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్

**మదనపల్లి (చైతన్యరథం) :** ప్రజలకు జగన్ రెడ్డి చేస్తున్న దౌర్జన్యాలను తెలియచేస్తూ, ప్రజలకు భరోసా కల్పించేందుకు శంఖారావం పేరుతో నారా లోక్ష్ శ్రీకారం చుట్టారని ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ అన్నారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మదనపల్లి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ జగన్ రెడ్డి అరాచకాలపై తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పూరించిన నాధమే "శంఖారావం" అని పేర్కొంటూ నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు పెద్ద ఎత్తున ప్రజాఆదరణ లభించిందని, యువగళం పాదయాత్రలో పర్యటించిన నియోజకవర్గాలను మినహాయించి మిగిలిన నియోజకవర్గాలలో శంఖారావం పేరుతో పర్యటిస్తూ ప్రజలకు జగన్ రెడ్డి చేస్తున్న దౌర్జన్యాలను తెలియచేస్తూ, ప్రజలకు భరోసా కల్పించేలా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా 40 నుండి 50 రోజుల్లో 120 నియోజకవర్గాలలో పర్యటించనున్నారు. ఒక్కో రోజు 3 నియోజకవర్గాల లో పర్యటింస్తూ ఆ నియోజకవర్గంలో ప్రజా



సమస్యలను ఇంటరాక్టివ్ సెషన్స్ ద్వారా నోట్ చేస్తూ, బాబు షురిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ మ్యానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఒక్క ఇంటికి చేరవేసేలా ఈ కార్యక్రమం ఉంటుందని తెలియచేశారు.

## వైకాపాకు చరమగీతంగా
# లోకేష్ శంఖారావం యాత్ర: ప్రత్తిపాటి

చిలకలూరిపేట (చైతన్యరథం): రాష్ట్రం నుంచి వైకాపాను పూర్తిగా తుడిచిపెడితే తప్ప ప్రజల కష్టాలు తీరవని, అంతగా వారి ఉసురు పోసుకుంటున్న జగన్ పాలన, ఆ పార్టీకి కూడా చరమగీతంగా లోకేష్ శంఖారావం యాత్ర నిలవబోతోందన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. తండ్రి పేరు చెప్పుకుని, విశ్వసనీయతకు మారు పేరంటూ ప్రజల్ని వంచించి అధికారంలోకి వచ్చి, వారిని ఎన్ని విధాల మోసం చేశారో, ఈ ప్రభుత్వం ఎన్ని విధాల దురాగతాలకు పాల్పడిందో అందరికీ తెలియచేయడమే శంఖారావం ఉద్దేశమన్నారు ప్రత్తిపాటి. ఒక్కఛాన్స్ అన్న మాటల్ని నమ్మిన పాపానికి జగన్ చేసిన దౌర్జన్యాలు, దురాగతాల్ని అందరికీ వివరించేందుకు రానున్న 40-50 రోజుల పాటు 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈ యాత్ర సాగబోతోందని తెలిపారు అయన. ఆదివారం ఉత్తరాంధ్ర నుంచి ప్రారంభం కానున్న లోకేష్ శంఖారావం సభలను విజయవంతం చేయాలని ప్రత్తిపాటి ఓ ప్రకటనలో తెలిపారు. కార్యకర్తలు, ప్రజలకు లోకేష్‌ను మరింత చేరువ చేసే యాత్రగా శంఖారావం చరిత్రలో నిలిచిపోతుందని, ఆ కార్యక్రమం ద్వారా కార్యకర్తలు లోకేష్‌తో నేరుగా తమ అలోచనలు పంచుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ యాత్రాక్రమంలో



జగన్ ప్రభుత్వం బాధితులుగా మిగిలిన ప్రతి ఒక్కరి వ్యథల్ని లోకేష్ వింటారని, అధికారంలోకి రాగానే వాటన్నింటికీ పరిష్కారం చూపిస్తారని తెలిపారు ప్రత్తిపాటి. రాష్ట్రంలో వైకాపా అన్యాయాలు, అటీచివేతలకు వ్యతిరేకంగా 220 రోజుల పాటు 3132 కిలోమీటర్ల మేర సాగిన యువగళం యాత్రకు కొనసాగింపుగా, నవశకం నినాదాన్ని సాకారం చేసే దిశగా శంఖారావం సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమన్నారు ప్రత్తిపాటి.

## ప్రజలకు భరోసా ఇచ్చేందుకే 'శంఖారావం'

- 120 నియోజకవర్గాల్లో పర్యటించనున్న లోకేష్
- కార్యకర్తలకు మరింత చేరువగానున్న లోకేష్: జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు టిడిపి శంఖారావం చేపట్టిందని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ అంజనేయులు అన్నారు. శనివారం అయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ రెడ్డి, వైసీపీ నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పూరించిన నాదమే శంఖారావం అని తెలిపారు. యువ గళం పాదయాత్రలో లోకేష్ పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావంతో పర్యటించి జగన్ రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలు దుర్మార్గాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేయడం జరుగుతుంది అన్నారు. నిరుద్యోగ యువత పడుతున్న ఇబ్బందులు, నిత్యవసరాల ధరలు పెరిగి సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను వివరించడం జరుగుతుందన్నారు. రానున్న 40-50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటన సాగుతుందన్నారు. శంఖారావం ద్వారా అయా ప్రాంతాల్లో ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని నోట్ చేసుకోవడం జరుగుతుంది అన్నారు. బాబు హామీ-భవిష్యత్తుకు హామీ కార్యక్రమంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. అరాచక జగన్ రెడ్డి పాలనలో బాధితులుగా మారిన అన్ని వర్గాల ప్రజలకు పాదయాత్ర ద్వారా లోకేష్ బాబు భరోసా ఇవ్వటం జరిగింది అన్నారు. ఒక్కరోజు మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరుగుతుందని, కార్యకర్తలు నేరుగా నారా లోకేష్ తో కలిసి తమ అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.

## వైసీపీ నిరంకుశపాలనపై టీడీపీ పూరించిన 'శంఖారావం'

- మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

కాకినాడ (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ అరాచకాలపై, జగన్ రెడ్డి సాగిస్తున్న నిరంకుశ పాలనపై తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ బాబు పూరించిన నాధమే శంఖారావం కార్యక్రమం అని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. కొండబాబు మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనపై నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా యువగళం పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలపై పోరాటం చేయడం జరిగిందని, నేడు శంఖారావం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గాలలో పర్యటించి జగన్ రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రశ్నిస్తూ, రాష్ట్రంలో నిరుద్యోగ యువత పడుతున్న ఇబ్బందులు, వైసీపీ ప్రభుత్వం పెంచిన నిత్యావసర ధరలతో రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందు లపై, రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పిస్తూ నారా లోకేష్



శంఖారావం చేపట్టనున్నారని, రానున్న 40 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రోజుకు 3 అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖా రావం కార్యక్రమం ద్వారా ఆయా ప్రాంతాల్లో పర్యటించి స్థానిక ప్రజా సమస్యలపై పోరాడు తూ, బాబు హామీ - భవిష్యత్తుకు హామీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, జగన్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు, అరాచక పాల నపై గొంతెత్తి రాష్ట్ర ప్రజలకు మద్దతుగా నిలిచి, అన్ని వర్గాల ప్రజలకు భరోసా కల్పించి, క్షేత్ర స్థాయిలో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో సమావే శాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## జగన్ రెడ్డి అరాచక పాలనపై లోకేష్ పూరించిన సమరనాదమే 'శంఖారావం'

- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు

విజయవాడ (చైతన్యరథం): గడిచిన 4 సంవత్సరాల 9 నెలల కాలంలో జగన్మోహన్ రెడ్డి సాగించిన అరాచక పాలనపై లోకేష్ పూరిస్తున్న సమర నాధమే ఈ శంఖారావం అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ అధ్యక్షతన శ్రీనివాసపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు పొల్నాటి సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్రీనివాసపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దాసరి శేషు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పాలన చేపట్టిన నాటి నుంచి అరాచక పాలన సాగిస్తున్న నేపథ్యంలో మోసపోయిన యువత కోసం రక్షణ లేకుండా పోయిన మహిళల కోసం దగాపడ్డ ఆంధ్రుల గొంతుకై యువగళం పాదయాత్ర దాదాపు 220 రోజుల పాటు 3132 కిలోమీటర్లు సుదీర్ఘ పాదయాత్ర చేసి వారిలో చైతన్యం నింపి యువత కోసం 20 లక్షల ఉద్యోగాల ప్రకటన చేయడం జరిగింది. మిగిలిన నియోజకవర్గాలా



పరిధిలో దాదాపు 120 నియోజకవర్గాల పరిధిలో 40 నుంచి 50 రోజుల పాటు శంఖారావం ద్వారా లోకేష్ పర్యటన సాగుతోంది అని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నేరుగా పార్టీ నాయకత్వంతో మమేకమవుతారని అన్నారు. సాయిల సత్యనారాయణ మాట్లాడుతూ ఈ శంఖారావం ద్వారా బాబు సూరిటీ భవిష్యత్ గ్యారెంటీ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళుతు ప్రభుత్వ అరాచక విధాలను ప్రజలకు తెలియజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు అధ్యక్షుడు ఏలికే సత్యనారాయణ, కేదాసు అర్జునరావు, రాగాని రామకృష్ణ, రాగాని శ్రీనివాస్, దంసెల్లి ఆంజనేయులు, పులపాకుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా పేరుతో దగా డీఎస్సీ : రావిపాటి

- నిరుద్యోగుల ఆశలపై నీళ్లుచల్లిన సీఎం జగన్‌రెడ్డి
- వైసీపీని ఇంటికి పంపించేందుకు యువత, విద్యార్థి లోకం సిద్ధం

గుంటూరు (చైతన్యరథం): మెగా పేరుతో మిని దగా డిఎస్సి విడుదల చేసి ఏపీ నిరుద్యోగుల ఆశల పైన నీళ్లుచల్లిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని ఇంటికి పంపేందుకు ఏపీ నిరుద్యోగ యువత విద్యార్థి లోకం సిద్ధమయ్యారని ఏపీ నిరుద్యోగ జెఏసి కన్వీనర్ షేక్ సిద్దిక్, గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పినపాటి జీవన్ లు హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్ మెగా డిఎస్సి ఇస్తామని చెప్పి నాలుగున్నరేళ్లుగా ముఖం చాటేసి ఎన్నికలొస్తున్నాయి మినీ దగా డిఎస్సి విడుదల చేసి 6100 పోస్టులంటూ ఎపి నిరుద్యోగ యువతను మోసం చేయడాన్ని నిరసిస్తూ మరియు 56 నెలలుగా వైకాపా ప్రభుత్వం చేసిన నోటిఫికేషన్ల జాప్యంతో వల్ల వయోపరిమితి కోల్పోయిన అభ్యర్థులకు న్యాయం చేసేలా వయోపరిమితి పెంచాలని డిమాండ్ చేస్తూ తెలుగుయువత,టిఎన్ఎస్ఎఫ్ నిరుద్యోగ జెఏసి లతో కలిసి మంగళగిరిలోగల గాంధీ చౌక్ వద్దకు బైక్ ర్యాలీగా చేరుకొని గాంధీజీ విగ్రహం వద్ద పూలమాలతో నివాళులర్పించి నిరసన ర్యాలీగా గాలిగోపురం మీదగా ప్రధాన కూడలిలో గల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారికి నివాళులర్పించి డిఎస్సి అభ్యర్థులతో కలిసి భారీ మానవహారంగా ఏర్పడి సీఎం డౌన్ డౌన్ నినాదాలతో హొరెత్తించారు.

ఈ క్రమంలో అటుగా వెళ్తున్న మాజీ హోమ్ మంత్రి సుచరిత కి మెగా డిఎస్సి విడుదల చెయ్యాలె గాని మినీ దగా డీఎస్సి వద్దని ప్లకార్డులు చూపుతూ నిరసన తెలియజేసారు. గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ, ఎపి నిరుద్యోగ జెఏసి కన్వీనర్ షేక్ సిద్దిక్ లు డిఎస్సి అభ్యర్థులు నిరుద్యోగులు యువజన విద్యార్థి నాయకులతో కలిసి నిరుద్యోగ ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ సందర్భముగా ఏపీ నిరుద్యోగ జె ఏ సి కన్వీనర్ షేక్ సిద్దిక్ మాట్లాడుతూ..క్రింది విధంగా ప్రతిజ్ఞ చేయించారు. ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగులం అయిన మేము జగన్ పాలనలో ఘోరంగా మోసపోయామన్నారు.

> **అధికారంలోకి రాకముందు మెగా డీఎస్సీ ఇస్తామని చెప్పి ఒక్క టీచర్ ఉద్యోగాన్ని భర్తీ చేయలేదు. ప్రతీ ఏటా జాబ్ క్యాలెండర్ ,పోలీస్ ఉద్యోగాలు ఇస్తాం అని చెప్పావు ఇవ్వలేదు. నాయకుడు మాట నిలబెట్టుకోలేక పోతే కాలర్ పట్టుకొని ప్రశ్నించమన్నావ్.. కావున నువ్ చెప్పిన మెగా డీఎస్సీ ఇవ్వకుండా మినీ డీఎస్సీ ఇస్తే.. మీ వైసీపీ నాయకుల కాలర్లు పట్టుకొని 151 స్థానాల్లో పదవి నుంచి ఈడ్చేసి.. మీరు మాట నిలబెట్టుకోలేదు కాబట్టి 2024 ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడిస్తాం అని నిరుద్యోగులం అయిన మేము ప్రతిజ్ఞ చేస్తున్నాం. అని ప్రతిజ్ఞ చేసారు.**

జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ.. యువజన నేతలు మాట్లాడుతూ ప్రతిఏటా డిఎస్సి పెడతామని అధికారంలోకి రాగానే 23000 పోస్టులు భర్తీ అంటూ చెప్పి ఓట్లు దండుకొని అధిరంలోకి వచ్చి 56 నెలలు గా ఆ ఉసే ఎత్తకుండా ఎన్నికల డ్రామాలో భాగంగా మినీ డిఎస్సి అంటే నమ్మటానికి నిరుద్యోగ యువత చెవిలో పూలు పెట్టుకోలేదని మీరు చేసి మోసం కారణంగా డిఎస్సి ల కోసం ఎదురు చూసి చూసి వయోపరిమితి కోల్పోయిన అభ్యర్థుల పరిస్థితి ఏంటన్నారు. వెంటనే డిఎస్సి అభ్యర్థుల వయోపరిమితి పెంచి న్యాయం చెయ్యకపోతే ఉద్యమిస్తామని గద్దె దింపేవారకు యువత విద్యార్థి నిరుద్యోగ లోకం నిద్రపోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమాలో గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ, రాష్ట్ర తెలుగుయువత



ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చందు, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి జీవన్, మంగళగిరి నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు పడవల మహేష్,నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు రాయపూడి కిరణ్ జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు కొల్లిమర్ల రాము ,గుత్తికొండ కిరణ్ యాదవ్,జిల్లా అధికార ప్రతినిది సింగు గోపి కృష్ణ,జిల్లా కార్యదర్శి ఊదర త్రినాద్, తాడికొండ నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు చిగురుపాటి అనూప్,మంగళగిరి మండల ,దుగ్గిరాల తాడేపల్లి టౌన్,రురల్ మండలాల తెలుగుయువత అధ్యక్షులు ఈవూరి జయకృష్ణ,దేవరపల్లి మహేష్, జి.నాగేశ్వరావు,రెంటాల రాజేష్, నియోజకవర్గ్ ప్రధాన కార్యదర్శి కొప్పుల మధు, తెలుగు యువత గుంటూరు తూర్పు తెలుగుయువత ఉపాధ్యక్షులు ఉప్పుటూరి వెంకటేష్, కార్య నిర్వాహక కార్యదర్శి కొమ్మన సరేష్, గుంటూరు పశ్చిమ తెలుగుయువత ఉపాధ్యక్షులు పప్పుల రాంబాబు, తెలుగుయువత నాయకులు షేక్ రఫీ,శొంఠినేని అనిల్,శేషాద్రి సాంబ శివరావు, గాలి ఉపేంద్ర,చింతా వినోద్ ,బుల్లా కుమార్ బాబు,సింగు నాగ మల్లేశ్వరరావు,సన్నపు ఆదిత్య రెడ్డి,రంగా,కొల్లా నాగ సుబ్బారావు లతో పాటు మంగళగిరి నియోజకవర్గ యువత విద్యార్థి నేతలు డిఎస్సి అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి, వైసీపీ నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా

# లోకేశ్ పూరించిన సింహనాదమే శంఖారావం

- రాబోయే 40 రోజులు ప్రతిరోజు 3 నియోజకవర్గాలు పర్యటన
- ఈ రాక్షస ప్రభుత్వాన్ని నిర్మూలించేందుకు ప్రజలు ముందుకు రావడం తథ్యం
- దుర్మార్గమైన స్థితి నుంచి ప్రజల్ని బయటపడేయాలని కంకణం కట్టుకున్న తెలుగుదేశం ప్రభుత్వం
- మాజీమంత్రి టీడీపీ అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురామ్



**ఎన్టీఆర్ జిల్లా (చైతన్యరథం):** రాష్ట్ర ప్రజలందరికీ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఈనాటి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ అరాచకాలపై పూరించేటటువంటి నాదం శంఖారావం అని నేడు11వ తేదీన ఇచ్ఛాపురం నుండి ప్రారంభిస్తున్నారని మాజీమంత్రి టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. జగ్గయ్యపేటలో తన నివాసంలో జరిగిన విలేఖరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ..ఈనాటి ప్రభుత్వ దుర్మార్గాలపై, అరాచకాలపై, దౌర్జన్యాలపై, చట్టవ్యతిరేక పరిపాలనపై లోకేశ్ పూరించే నాదం శంఖారావమన్నారు. గతంలో 220 రోజులు పైబడి 3132 కి.మీ. యువగళం పాదయాత్ర జరిపినటువంటి తీరు, కుప్పంలో ప్రారంభించబడి అది విజయనగరం జిల్లాలో ముగించబడిన యువగళం పాదయాత్ర ఒక అద్భుతమైన రీతిలో అన్ని వర్గాల ప్రజల్ని పలకరిస్తూ, వారి సమస్యలను వింటూ, అవగాహన కల్పించుకుంటూ లోకేశ్ చేసిన పాదయాత్ర ప్రయాణం నభూతో నభవిష్యత్ అన్న రీతిలో జరిగింది. మరలా శంఖా రావం వినాదం పూరిస్తున్నారన్నారు. ఏదైతే యువగళం పాదయాత్రలో మిగిలి పోయిన నియోజకవర్గాల్లో రాబోయే 40 రోజుల పాటు ప్రతి రోజు 3 నియోజకవర్గాల్ని పర్యటించబోతున్నారు. ఆ యొక్క పర్యటనలో నియోజకవర్గాల్లో ఉన్న అన్ని వర్గాల్ని, పార్టీ యొక్క భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని విశదపరిచి ప్రతి ఇంటికి వెళ్లేటట్లు ఆయన చేపట్టబోతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీని పెట్టిన తదనంతరం 1985లో నారా చంద్రబాబు నాయుడు ఆ పార్టీకి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఆయన చేసిన పార్టీ నిర్మాణమే ఈ రోజుకీ కూడా పటిష్టంగా నిర్మాణం ముందుకు పోతోంది, భారతదేశంలోనే ఏ రాజకీయ పార్టీకి లేనటువంటి కార్యకర్తల బలం, చిత్తశుద్ధి కలిగివున్న కార్యకర్తలతో తెలుగుదేశం పార్టీ చరిత్రకెక్కిందన్నారు.

రాబోయే 40ఏళ్ల పాటు తెలుగుదేశం పార్టీని పూర్తిస్థాయిలో పటిష్ట పరిచి కార్యకర్తలందరికీ చేరువయ్యే విధంగా లోకేశ్ శంఖారావం పర్యటనలో చేయబోతున్నారు, ప్రతి కార్యకర్తను పలకరించి, వారిని దగ్గర చేసుకునే కార్యక్రమంగా కూడా ఉంది, ఆయా ప్రాంతాల్లో ఉన్న సమస్యల్ని నియోజకవర్గాల్లో ఒక ఇంటరాక్టిక్ సెషన్స్ ద్వారా ప్రశ్నలకి జవాబులు చెప్పేవిధంగా కార్యక్రమాన్ని రూపొందించటం జరిగిందన్నారు. ఏద్కైతే ఈనాటి అరాచకాలకు బల్కైపోతున్న వర్గాలని, అనేక సెక్షన్స్‌ని ఓదార్చ బోతున్నారు. ఇంతకుపూర్వం లోకేశ్ యువగళం పాదయాత్ర మధ్యలో చంద్రబాబు అరెస్టుతో పూర్తిస్థాయిలో జరగలేదు, కాబట్టి ఈరోజున దాన్ని పూర్తిచేయటానికి లోకేశ్ పూర్తిగా శంఖారావంతో రాష్ట్ర ప్రజలకు పూర్తిగా భరోసా ఇవ్వనున్నారు.

దుర్మార్గమైన జగన్ ప్రభుత్వాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించటానికి రాష్ట్ర ప్రజలు ఇప్పటికే సమాయత్తమై వున్నారు. వైసీపీని భూస్థాపితం చేసేందుకు సిద్ధంగా ఉన్నారు, ప్రజలు ఇంతగా ఏ రాజకీయ పార్టీని అసహ్యించు కోవడం మనం చూడలేదు, జగన్‌పై పూర్తిస్థాయిలో అసహనం ఏర్పడింద న్నారు, అలాగే కిందిస్థాయి వరకూ కూడా వారి యొక్క ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు దోపిడీ పర్వాన్ని కొనసాగించారన్నది వాస్తవం, ఇంతటి దుర్మార్గమైన స్థితి నుంచి ప్రజల్ని బయటపడేయాలని తెలుగుదేశం పార్టీ కంకణం కట్టుకుని ముందుకుపోతున్నాం, ఇప్పటికే అనేక కార్యక్రమాల్ని రూపొందించిన అమలు చేయటం జరిగింది, వీటన్నింటిని భరించలేని స్థితిలోనే రోజు రోజుకి జగన్‌కి ప్రజామోదం క్షీణిస్తున్న దశలోనే జగన్ మరింత అరాచకాలకు తెగబడ్డారు, చివరికి చంద్రబాబుపై అక్రమ కేసును బనాయించి 52రోజులు జైలులో ఉంచిన తీరే నిదర్శనం. ఇండియా టుడే మూడ్ ఆఫ్ ది నేషన్ పేరుతో ప్రతి 6 నెలలకొకసారి సర్వే ప్రకటిస్తారు. ఇది దేశంలో చాలా విశ్వసనీయ సర్వేగా తెలుసు, సర్వేలో తెలుస్తావుంది గత 6 నెలలకి, మొన్న డిసెంబరులో జరిగిన దానికి చాలా తేడా వచ్చింది. రేపు ఇంకా ఎన్నికలు ప్రకటించబోయే పరిస్థితుల్లో ప్రజలందరూ భయాన్ని వీడి ఈ రాక్షస ప్రభుత్వాన్ని నిర్మూలించేందుకు ముందుకురావడం తథ్యం, తెలుగుదేశం పార్టీ ఈ రాష్ట్ర ప్రజలు కోరు కుంటున్న ఆకాంక్షల మేరకు వారికి మరి నాయకత్వం వహిస్తూ ముందుకెళ్తుంది, 2024 ఎన్నికల్లో తెలుగుదేశం అధికారంలోకి రాబోతోంది, ఇప్పటివరకు జరిగిన అన్యాయాన్ని, చరిత్రలో ఇప్పటివరకు జరగని నష్టాన్ని పూరించి మళ్లీ ప్రజలకి సుఖంగా, సౌఖ్యవంతంగా ఉండేవిధంగా పరిపాలనను పట్టాలపైకి ఎక్కించేందుకు తెలుగుదేశం పార్టీ సమాయత్తమై ముందుకెళ్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో మౌలానా ఇమామ్ ముహమ్మద్ అలీ గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు గింజుపల్లి రమేష్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా గట్టిది ప్రసాద్, తెలుగు మహిళా అధ్యక్షురాలు కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మొగిలి శ్రీనివాసరావు, నాయకులు సంక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది అన్న ఎన్టీఆర్




**- కోవెలమూడి రవీంద్ర(నానీ)**

**గుంటూరు పశ్చిమ (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ ప్రజల కోసం ప్రజల ఆకాంక్షల నుంచి పుట్టిందని,పార్టీని స్థాపించి కేవలం 9నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకొనివచ్చి తెలుగు వారి ఆత్మగౌరవానికి నిలబెట్టింది అన్న ఎన్టీఆర్ అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర కొనియాడారు. శనివారం గుంటూరు 39వ డివిజన్ టిడిపి కార్పొరేటర్ అభ్యర్థి మీరాబి రుస్తుంబాబుల అధ్వర్యంలో గుజ్జనగుండ్ల కరెంట్ ఆఫీస్, పలకలూరు రోడ్డులో ఏర్పాటు చేసిన అన్న నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) ఆవిష్కరించారు. ఈసందర్భంగా కోవెలమూడి రవీంద్ర (నానీ) మాట్లాడుతూ..తెలుగుదేశం పార్టీ కొందరు వ్యక్తులు కోసం, కొందరు పదవుల కోసం ఏర్పడిన పార్టీ కాదని వెల్లడించారు, పేదలకు కూడు, గూడు, గుడ్డ నినాదంతో సామాన్య ప్రజల జీవితాలలో పెను మార్పులు తీసుకు వచ్చిందని కోవెలమూడి రవీంద్ర తెలిపారు.

తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) గారి చేతుల మీదుగా జెకేసీ కాలేజి రోడ్డులో 39,42వ డివిజన్ల క్లస్టర్ ఇంచార్జి కార్యాలయాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఓట్ల దొంగలు పడ్డారని, ప్రజలు అనుక్షణం తమ ఓటును పరిరక్షించుకొనే పరిస్థితి నెలకొందని, అందుకోసం మేము నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధముగా పార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో ప్రజలు తమ ఓటుకు సంబంధించిన సహాయసహకారాలు అందిస్తారని కోవెలమూడి రవీంద్ర తెలిపారు.

ఈ కార్యక్రమంలో సింగంసేట్టి వీరయ్య, లంకా ఉదయ్, వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, రుస్తుంబాబు,మానం శ్రీనివాస్, మానం పద్మశ్రీ, ముత్తినేని రాజేష్,సుఖవాసి శ్రీనివాస్ రావు, కసుకుర్తి హనుమంతరావు, నిమ్మలశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పూరించిన శంఖారావం జగన్ ప్రభుత్వ పతనానికి నాంది

**- నాడు యువగళంతో నేడు శంఖారావంతో ప్రజల్లోకి లోకేష్ : బండారు సత్యానందరావు**



**కొత్తపేట (చైతన్యరథం):** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పూరించిన శంఖారావం జగన్ ప్రభుత్వ పతనానికి నాంది అని కొత్తపేట శివారు ఏనుగులమహాల్ నందు సమావేశంలో రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. జగన్ అరాచక పాలనలో నష్టపోయిన ప్రజలకు యువగళం పాదయాత్ర తో నారా లోకేష్ భరోసా ఇచ్చారని గుర్తుచేశారు. యువగళం పాదయాత్ర లేని నియోజకవర్గాల్లో ప్రజలను కలుసు కుని జగన్ అండ్ బ్యాచ్ అరాచకాలను ఎండగట్టి ఆయా నియోజక వర్గ ప్రజల సమస్యలు వినేందుకు వేదిక ఈ శంఖారావం కార్యక్రమ మని సత్యానందరావు వివరించారు. యువతను చైతన్యం చేసి, నిరుద్యోగులకు చేయూతనిచ్చే హామీతో వారిలో నూతన ఉత్సాహాన్ని లోకేష్ నింపుతారని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా చేపట్ట నున్న ఈ శంఖారావం యాత్ర 40 నుండి 50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించనున్నారని తెలిపారు.రోజుకు మూడు నియోజకవర్గాల్లో జరిగే శంఖారావం కార్యక్రమాల్లో లోకేష్ పాల్గొంటారని అన్నారు. ఈకార్యక్రమంలో ఆయా ప్రాంతాల్లోని సమస్యలను ఇంటరాక్టివ్ సెషన్స్ ద్వారా నమోదు చేసుకుని అధికారంలోకి వచ్చిన తక్షణం వాటి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. మహానాడులో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి లోకేష్ వివరిస్తారని అన్నారు. యువగళం పాదయాత్ర ద్వారా పార్టీ కార్యకర్తలకు చేరువైన లోకేష్ శంఖా రావం ద్వారా కార్యకర్తలకు మరింత చేరువ కానున్నారని సత్యానందరావు అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ధరణాల రామకృష్ణ, యంపీటీసీ సిద్ధంశెట్టి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కొల్లి వీరాస్వామి కొత్తపేట మండల బి టీడీపీ ఉపాధ్యక్షుడు కొత్తలంక శ్రీనివాసశర్మ, తోరాటి వెంకన్న పాల్గొన్నారు.

## పేర్ని నాని పై ధ్వజమెత్తిన కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం (చైతన్యరథం):** చంద్రబాబు పవన్ కళ్యాణ్ పై అవాకులు చావాకులు పెలితే పళ్ళు రాలుతాయని కొల్లు రవీంద్ర మాస్ వార్నింగ్ ఇచ్చారు. పట్టాల ముసుగులో నాలుగు కోట్ల బేరం త్వరలోనే బయటపడతామంటూ కొల్లు ధ్వజమెత్తారు. 15 రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ పెట్టుకుని పేర్ని నాని అసైన్మెంట్ భూమికి పట్టాలిస్తామంటూ డ్రామాలు వేస్తున్నాడని, చంద్రబాబు ఢిల్లీ వెళితే వైసీపీ పేటీఎం బ్యాచ్ కి ప్యాంట్లు తడుస్తున్నాయని ఎద్దేవా చేశారు. తెల్లారిగానే వాళ్ళ నాయకుడు ఢిల్లీకి పరిగెత్తుకెళ్లి ఏం సాధించాడో ప్రజలకు సమాధానం చెప్పాలి. తెలుగుదేశం, జనసేన పొత్తు ప్రజలు కోరుకున్నదని ఆయన గుర్తు చేశారు. అసెంబ్లీ సాక్షిగా



బయటపడిన జగన్ విశ్వసనీయత కనీసం మీ బీఫామ్ మీద గెలిచిన ఎమ్మెల్యేలు కూడా మీతో మాట్లాడడానికి విముఖత చూపిస్తున్నారు. ఒక ఫోటో దిగేందుకు కూడా అందరిని బ్రతిమాలు కోవాల్సి వచ్చింది ఇది మీ దయనీయ పరిస్థితి అని అన్నారు. పేర్ని నాని మరోసారి చంద్రబాబు పవన్ కళ్యాణ్ మీద అవాకులు చవాకులు పేలితే ప్రజాక్షేత్రంలో రాజకీయ వస్త్రాపహరణ తప్పదని కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

## రాక్షస పాలన అంతమొందించడానికే లోకేష్ శంఖారావం: జ్యోతుల నవీన్



కాకినాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గత ఐదు సంవత్సరాలుగా పట్టిపీడిస్తున్న రాక్షసుడు జగన్మోహన్ రెడ్డి అని ఆ రాక్షసుడి చెరనుండి రాష్ట్రాన్ని విడిపించేందుకు ఈనెల 11 వ తేదీ (నేటి) నుండి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన శంఖారావం కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అంతా సంసిద్ధం కావాలని కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ పత్రికా ముఖంగా పిలుపునిచ్చారు. గత ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో ఉన్న అన్ని వనరులు దోచుకొని, అన్ని రంగాల వారికి అన్యాయం చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి కి అతని బృందానికి మాత్రమే దక్కుతుందని వైసీపీ పట్ల ఇప్పటికే ప్రజలు విసిగి చెందారని రాష్ట్ర ప్రజలందరికీ నేను ఉన్నాను అంటూ భరోసాగా నిలుస్తున్న తమ నాయకుడు లోకేష్ కు మనం అందరం అండగా నిలవాలని నవీన్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు యావత్ ప్రజానీకానికి పిలుపునిచ్చారు.

## వెల్లంపల్లికి ఎన్నికల్లో ఘోర పరాజయం తప్పదు : లుక్కా



విజయవాడ (చైతన్యరథం): వెల్లంపల్లి నువ్వు ప్రస్తుతం ఇన్చార్జి మాత్రమే, అభ్యర్థి వి కాదు, కానీ నువ్వు అభ్యర్థి అయితే బోండా ఉమా చేతిలో డిపాజిట్ కూడా రాకుండా ఘోర పరాజయం తప్పదని లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ హెచ్చరించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ.. మా నాయకుడు బోండా ఉమా ప్రజా నాయకుడని, 5 ఏళ్లు శాసనసభ్యునిగా పనిచేసిన కాలంలో నియోజకవర్గంలో మంచినీటి సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, ఇలా ప్రజా సౌకర్యాలకు వందల కోట్ల నిధులు తెచ్చి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి బోండా ఉమా అని అన్నారు. 2019లో వైసీపీ గాలిలో కూడా కేవలం 25 ఓట్ల తేడాతో ఓటమి చెందినప్పటికి, ఈ 5 సంవత్సరాలు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, నిత్యం వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేసిన పోరాట వీరుడు బోండా ఉమ అన్నారు. ఈరోజు బోండా ఉమ గురించి నియోజకవర్గంలోనే కాకుండా, రాష్ట్రంలో ఎక్కడ అడిగినా బోండా ఉమ నిజాయితీ, ప్రతిభ గురించి చెప్తారని అన్నారు. వెల్లంపల్లి అధికారం కోసం మూడు పార్టీలు మారాడని, అధికారం కోసం ఏ ఎండకి ఆ గొడుగు పట్టే నీకు బోండా ఉమాకి నక్కకి నాగలోకానికి ఉన్న తేడా ఉందని ఎద్దేవా చేశారు. వెల్లంపల్లి నువ్వు రెండుసార్లు పశ్చిమ నియోజకవర్గంలో గెలిచినా, మంత్రిగా పనిచేసినా, నియోజకవర్గ ప్రజలు నిన్ను తిరస్కరించడం వల్ల ప్రస్తుత శాసనసభ్యుడు మల్లాది విష్ణు నియోజకవర్గాన్ని పట్టించుకోకుండా అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా ధనార్జనే ధ్యేయంగా కాలం గడిపాడని, నియోజకవర్గంలో ప్రజలు తిరస్కరిస్తున్నారనే ఉద్దేశంతో పోటీ చేయడానికి వైసీపీ పార్టీలో బోండా ఉమా పై దమ్ము ధైర్యం గల వ్యక్తి లేకపోవడం వల్ల నిన్ను సెంట్రల్ ఇన్చార్జిగా నియమించిన సంగతి గుర్తుపెట్టుకోమని హితవు పలికారు. వైసీపీ ఇన్చార్జిగా వేసిన తర్వాత మొట్టమొదటిసారిగా నియోజకవర్గంలో ఉన్న వలంటీర్లను సమావేశపరిచి ఒక్కొక్కరికి పదివేల రూపాయలు నగదు, కుక్కర్లు పంపిణీ చేశాడని, వీటికి ఆధారాలుగా మీడియాలో కూడా వచ్చాయని, గతంలో దేవాదాయ శాఖ మంత్రిగా పనిచేసి, అమ్మవారి సన్నిధిలో అవినీతి తిమింగళంలా తయారై, పవిత్రమైన అమ్మవారి ఆలయాన్ని అపవిత్రం చేసిన వ్యక్తి వెల్లంపల్లి అని అన్నారు.వెల్లంపల్లి హయాంలో అమ్మవారి నగలు వెండి సింహాలు మాయమయ్యాయి అని, వీటి అవినీతిపై నీ ప్రోద్బలం కూడా ఉన్నదన్న కథనాలు వచ్చాయని అన్నారు. దుర్గగుడిలో అనాధికారికంగా డబ్బులు వసూలు చేసి ఉద్యోగాలు ఇప్పించాడని ఆరోపించారు.ఈ విషయాలు నగర ప్రజలే కాకుండా రాష్ట్ర ప్రజలు గమనించారన్నారు.హిందువుల మనోభావాలతో వెల్లంపల్లి ఆటలాడు కున్నారన్నారు. వెల్లంపల్లి నువ్వు ప్రస్తుతం ఇన్చార్జి మాత్రమే, అభ్యర్థి వి కాదు, కానీ నువ్వు అభ్యర్థి అయితే బోండా ఉమా చేతిలో డిపాజిట్ కూడా రాకుండా ఘోర పరాజయం తప్పదని హెచ్చరించారు. నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న బీసీ, ఎస్సీ, మైనార్టీ వర్గాల వారు బోండా ఉమాకి మద్దతు తెలిపి, అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు అన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ గౌడ్ సాధికారిక కార్యదర్శి బొల్లా వెంకటేశ్వరరావు గౌడ్, ఎన్టీఆర్ జిల్లా బీసీ గౌడ్ సాధికారిక కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి అరాచకాలపై లోకేష్ సింహనాదమే శంఖారావం



**- కొల్లు రవీంద్ర, కొనకళ్ళ**

మచిలీపట్నం (చైతన్యరథం): జగన్ మోహన్ రెడ్డి ,వైసీపీ నాయకుల అరాచకాలకు వ్యతిరేఖంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పూరించిన సింహనాదమే శంఖారావం అని మాజీ పార్లమెంట్ సభ్యులు ,కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు మరియు పొలిట్ బ్యూరో సభ్యులు మచిలీపట్టణం నియోజకవర్గ ఇంచార్జి కొల్లు రవీంద్ర పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువగళం పాదయాత్ర లో పర్యటించని నియోజకవర్గాలలో శంఖారావంతో నారా లోకేష్ నేటి నుండి రాష్ట్రంలో పర్యటించి ప్రజల్లో చైతన్యం నింపనున్నారని పేర్కొన్నారు. ఇందు లో భాగంగా రానున్న 40 -50 రోజుల్లో మొత్తం 120 నియోజకవర్గాల్లో రోజుకు 3 నియోజకవర్గాలలో శంఖారావం జరుగుతుందన్నారు .

ఈ శంఖారావం కార్యక్రమం ద్వారా అటు ప్రజల్లోనూ ఇటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతోను మరింత చేరువవనున్నారని తెలిపారు .శంఖారావం ద్వారా ఆయా ప్రాంతాల్లోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తారని అదేవిధంగా బాబు షూరిటీ - భవిష్యతుకు గ్యారెంటీ కార్యక్రమంలో నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను రాష్ట్ర వ్యవతంగా ప్రజల్లోకి తీసుకెళ్తాన్నారు. ఇప్పటికే నారా లోకేష్ వైస్సార్సీపీ నేతల అవినీతికి ,అన్యాయానికి వ్యతిరేకంగా 220 రోజుల పాటు 3132 కి .మీ . యువగళం పాదయాత్ర పేరుతో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ,పట్టణాలలో పర్యటించారని ఈ సందర్భగా గుర్తు చేసారు .లోకేష్ పాదయాత్రలో జగన్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలపై లోకేష్ గొంతెత్తి వ్యతిరేకిస్తే అప్పుడు రాష్ట్ర ప్రజలంతా లోకేష్ కి మద్దతుగా నిలిచారన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో దగా పడిన బడుగు బలహీన వర్గాలకు ,మోసపోయిన యువతకు ,నేను ఉన్నానంటూ యువగళం పాదయాత్రలో భరోసా ఇచ్చారు .అదేవిధంగా యువగళం పాదయాత్ర ఉత్తరాంధ్రలో కొనసాగించా లనుకున్న టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ తో అడ్డంకులు ఎదుర య్యాయని అందుకే శంఖారావం కార్యక్రమం ఉత్తరాంధ్ర నుండి మొదలవు తున్నదన్నారు .ఈ కార్యక్రమం ద్వారా కార్యకర్తలు నేరుగా నారా లోకేష్‌తో తమ అభిప్రాయాలను పంచుకొనే అవకాశం ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ మోటమర్రి బాబా ప్రసాద్ ,రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చుల సుబ్రహ్మణ్యం (బోస్) , జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మరకాని పరబ్రహ్మం,జిల్లా అధికార ప్రతినిధి తలారి సోమ శేఖర్,జిల్లా అధికార ప్రతినిధి లంకె శేషగిరి,టౌన్ పార్టీ ప్రెసిడెంట్ ఇలియా స్ పాషా, లంకె నారాయణ ప్రసాద్,జిల్లా ప్రచార కార్యదర్శి పీవీ ఫణి కుమార్, కార్పొరేటర్ అన్నం ఆనంద్, కార్పొరేటర్ సమతా కీర్తి ,జిల్లా మహి ళా అధి కార ప్రతినిధి పాలపర్తి పద్మజ,కట్ట అంజిబాబు తదితర ముఖ్య నాయకులంతా పాల్గొన్నారు .

## వైసీపీ ప్రభుత్వ అరాచకాలను ప్రజలకు తెలియజేసేందుకే లోకేష్ శంఖారావం

**- తిరువూరు నియోజకవర్గ ఇంచార్జి శావల దేవదత్**



తిరువూరు (చైతన్యరథం): జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పూరించిన నాదమే శంఖారావం అని ఇన్చార్జి శావల దేవదత్ అన్నారు. ఆయన నియోజకవర్గ కార్యాలయంలో ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ..నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా శంఖారావం చేపట్టనున్నారని ఇందులో భాగంగా రానున్న 40 - 50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజక వర్గాల్లో పర్యటించ ొనున్నారు. యువగళం పాదయాత్రలో పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావంతో పర్యటించి జగన్ రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు కార్యకర్తలకు తెలియజేయునన్నారు.

ఒక్కరోజులో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరుగు తుంది. శంఖారావం ఆయా ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను ఇంటరాక్టివ్ సెషన్స్ ద్వారా నోట్ చేస్తారని దేవదత్ తెలియజేశారు. నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతుండగా, ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు టిడిపి శంఖారావం అనే కీలక ప్రచారానికి నారా లోకేష్ బాబు శ్రీకారం చుట్టారని దేవదత్ తెలియజేశారు. శంఖారావంతో బాబు హామీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికి చేరువవుతారు. శంఖారావం ద్వారా పార్టీ కార్యకర్తలు, నారా లోకేష్ వైపు మరింత చేరువ చేస్తుంది ఈ కార్యక్రమం ద్వారా కార్యకర్తలు నేరుగా నారా లోకేష్ తో తమ అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఉంటుంది. ఇప్పటికే యువగళం పాదయాత్ర పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో నారా లోకేష్ పర్యటించారు. జగన్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలపై, అరాచక పాలనపై, గొంతు ఎత్తి ప్రజలకు మద్దతుగా నిలిచారు. ప్రతి జిల్లాలో, ప్రతి నియోజకవర్గం లో, వైఎస్ఆర్సిపి నేతల అవినీతి, అన్యాయానికి వ్యతిరేకంగా 220 రోజులపాటు 3132 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో బాధితులుగా మారిన అన్ని వర్గాల ప్రజలకు పాదయాత్ర ద్వారా నారా లోకేష్ భరోసా ఇద్చారు అని దేవదత్ తెలియజేశారు.

యువగళం పాదయాత్రను ఉత్తరాంధ్రలో కొనసాగించాలనుకున్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో అడ్డంకులు ఎదురయ్యాయి, ఎప్పుడు శంఖారావం కార్యక్రమంతో మిగతా నియోజకవర్గాల్లో పర్యటించాలని నారా లోకేష్ బాబు సంసిద్ధమయ్యారని దేవదత్ ప్రెస్ మీట్ ద్వారా తెలియజేశారు. ఈ ప్రెస్ మీట్ లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పేదవారి ఆకలి తీర్చడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం !

**- జగ్గయ్యపేటలో 587 రోజులుగా నడుస్తున్న అన్న క్యాంటీన్**

జగ్గయ్యపేట (చైతన్యరథం): పట్టణంలో శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో నిర్విరామంగా 587 రోజులుగా జగ్గయ్యపేట అన్నా క్యాంటీన్ లో అన్న దాన మహా యజ్ఞం కొనసాగుతుంది. నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు,కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు, విచ్చేసే పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదని ఆకలిగా గొన్న ఎంతోమంది నిరు పేదలకు,ఈరొజు అన్న క్యాంటీన్లో 1344 మంది కడుపునిండా భోజనం చేశారు. టీడీపీ జాతీయ కోశాధికారి,మాజీ శాసనసభ్యులు శ్రీరాం



రాజగోపాల్ తాతయ్య వితరణతో అన్న క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసినారు.ఈ అన్నదాన కార్యక్రమాన్ని మైనేని రాధాకృష్ణ, కళ్యాణం మురళీ, అట్లూరి వెంకటేశ్వరరావు, కాశినీడి బుజ్జి బాబు,కేలి నాగేశ్వరరావు, ఈమని చిట్టి ,దేవులపల్లి రామస్వామి ఆధ్వర్యంలో ప్రారంభించారు.